జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 286 విశాఖపట్నం మంగళవారం 13 జూన్2023 8 పేజీలు వెల : 5.00


### ఈ కురుక్షేత్ర సంగ్రామంలో...

# ప్రజలే నా సైన్యం

## జగన్ విద్యాకానుక ప్రారంభోత్సవ సభలో సిఎం జగన్





పల్నాడు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సోమవారం పల్నాడులో పర్యటించారు. నేడు ఎపిలోని పాఠశాలలు పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో ... జగన్ విద్యాకానుకను లాంఛనంగా పల్నాడు క్రోసూరు స్కూల్‌లో ప్రారంభించారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో బడులు తెరిచిన తొలిరోజే జగనన్న విద్యాకానుక ఇచ్చారు. ఆ తర్వాత పెదకూరపాడు నియోజకవర్గంలో రూ.217కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన చేశారు. తొలుత విద్యార్థులతోపాటు తరగతి గదిలో కూర్చొన్న జగన్.. కాసేపు వారితో ముచ్చటించారు.అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ఈ నాలుగేళ్లలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే రోజునే విద్యాకానుక అందిస్తున్నామని తెలిపారు. బిజెపి తనకు అండగా ఉండకపోవచ్చని.. తాను వాళ్లని నమ్ముకోలేదని సిఎం స్పష్టం చేశారు. ఈ కురుక్షేత్ర సంగ్రామంలో ప్రజలే తన సైన్యమని అన్నారు. మీ ఇంట్లో మంచి జరిగిందా ? లేదా ? అనేదే కొలమానంగా తీసుకోవాలని కోరారు. మంచి జరిగితే అండగా నిలవాలని జగన్ విజ్ఞప్తి చేశారు. పేదపిల్లల చేతుల్లో ట్యాబులు కనిపిస్తే ఓర్వలేని బుద్ధి చంద్రబాబుదని అన్నారు. అన్నింట్లోనూ.. పేదల పట్ల వ్యతిరేకత బుద్ధి ప్రదర్శించారనీ, అందుకు కారణం ఆయనలోని పెత్తందారీ మనస్తత్వమని చెప్పారు. చంద్రబాబు గత ఎన్నికలకు ముందు ఎన్నికల తరువాత మోసం చేశారని జగన్ విమర్శించారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా గుర్తించాలని కోరారు. అవినీతి, వివక్షకు తావులేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమం అందించిన ప్రభుత్వం వైసిపి అని స్పష్టం చేశారు. అక్కచెల్లెమ్మల దగ్గరి నుంచి అన్ని వర్గాలకూ లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని హామీలను అమలు చేస్తున్నామన్నారు. కానీ... '' చంద్రబాబు బతుకే మోసం, అబద్ధం, కుట్ర, వాగ్దానాలు, వెన్నుపోటులు అని... ఒక ఈనాడు, ఒక టీవీ5, ఒక ఆంధ్రజ్యోతి, ఒక దత్తపుత్రులు.. ఈ గజదొంగల ముఠా ఆయనకు అండగా వస్తోంది. మూసేయడానికి సిద్ధంగా ఉన్న టిడిపి దుకాణంలో పక్కరాష్ట్రం నుంచి మేనిఫెస్టో తీసుకొచ్చి.. బిసిబిల్లాబాత్‌గా వండుతున్నారు. మనం చేసిన మంచిని, అందిస్తున్న సంక్షేమ పథకాలను కిచిడీ, పులిహౌరగా వండే ప్రయత్నం చేస్తున్నారు. సిఎం అయిన 28 సంవత్సరాల తర్వాత.. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన తర్వాత రాయలసీమ, బీసీ, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లు అంటూ ఇవాళ మొదలుపెట్టారు. ఆ 14 సంవత్సరాలు ఏం గాడిదలు కాసావా చంద్రబాబు ? '' అని సిఎం జగన్ అన్నారు. కేవలం ఎన్నికలప్పుడే వాగ్ధానాలు.. వెన్నుపోట్లతో చంద్రబాబు చట్రం నడుస్తోందని సిఎం జగన్ ఎద్దేవా చేశారు.

# కృష్ణాలో అవే వాటాలు..

## బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులే ఫైనల్



అమరావతి,: ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్ర జలశక్తి 2023-24 నీటి సంవత్సరంలోనూ ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం కనబడటం లేదు. 50:50 ప్రాతిపదికన కృష్ణా జలాలను పంపిణీ చేయాలని తెలంగాణ పట్టుబడుతున్నప్పటికీ బచావత్ 'ట్రిబ్యునల్ ను అనుసరించి 66:34 నిష్పత్తినే కొనసాగించాలని నిర్ణయించినట్టు సమాచారం. వేసవికాలం పూర్తయి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే సమయం దగ్గర పడుతుంటంతో ఎగువన వర్షాలు పడితే కృష్ణాలో ప్రధాన ఉమ్మడి సాగు నీటి ప్రాజెక్టుగా ఉన్న శ్రీశైలంకు వరదలు వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో కృష్ణా జలాల్లో వాటాలను తేల్చాలని రెండు రాష్ట్రాలు పట్టుబడుతున్నాయి. దీనిపై గత ఏడాది దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో రిజర్వాయర్ మేనేజ్ మెంట్ కమిటీ(ఆర్ఎంసీ) ఏర్పాటయింది. రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ లతో పాటు జెన్ కో ఉన్నతాధికారులు కూడా సభ్యులుగా ఉన్నారు. గత ఏడాది నుంచి ఈ సంవత్సరం ఏప్రిల్ వరకు అనేకసార్లు ఆర్ఎంసీ సమావేశమైనా కృష్ణా జలాల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరలేదు. 50:50 నిష్పత్తిపై తెలంగాణ పట్టుబడుతుండగా, ఏపీ ససేమిరా అంటోంది. రాష్ట్ర పునర్విభజన అనంతరం బచావత్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం ప్రాజెక్టులు, ఆయకట్టు ప్రాతిపదికన రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన రాతపూర్వక ఒప్పందాలను తిరగదోడటం చట్టరీత్యా సాధ్యం కాదని ఏపీ స్పష్టం చేస్తోంది. పునర్విభజన అనంతరం 2015 జూలై 19న కేంద్ర జలశక్తి ముందు కృష్ణా జలాల్లో 66:34 నిష్పత్తి వాటాలపై ఏపీతో పాటు తెలంగాణ అధికారులు సంతకాలు చేశారు. ఈ మేరకు బచావత్ ట్రైబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపుల గణాంకాలను లెక్కకట్టి ఏపీకి 512.04 టీఎంసీలు, తెలంగాణకు 298.96 టీఎంసీలు కేటాయించారు.

# మంత్రి ఛాంబర్‌కు తాళం..

## 8నెలలుగా జీతాల్లేవంటూ తాళం వేసిన సచివాలయ సిబ్బంది..



అమరావతి: ఏపీ సెక్రటేరియట్ లోని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేషీ మూతపడింది. మంత్రి ఛాంబర్ కు సచివాలయ సిబ్బంది తాళం వేశారు.. 8 నెలలుగా జీతాలు లేవంటూ ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఈ పని చేశారు. డిసెంబర్ నెల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులకు హాజరుకావడం లేదు. ఇప్పుడు ఏకంగా మంత్రి పేషీకి తాళం కూడా వేశారు.సాధారణంగా.. మంత్రి పేషీ రోజూ తెరుచుకునేది. అధికారులు, సిబ్బంది వచ్చి తమ విధులు నిర్వర్తించే వారు. అయితే, 8 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో మనస్తాపానికి గురైన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు.. మంత్రి ఛాంబర్ కి తాళం వేశారు. జీతాల విషయం గురించి అధికార యంత్రాంగానికి, మంత్రికి ఎన్నిసార్లు చెప్పినా ఏమాత్రం స్పందించకపోవడంతో ఉద్యోగులు తీవ్రమైన మనస్తాపానికి గురయ్యారు. డిసెంబర్ నుంచి జీతాలు చెల్లించకపోవడంతో తాము ఎలా బతకాలని వాపోయారు..ఈ పరిస్థితుల్లో మరో దారి లేక విధులకు హాజరుకావడం మానేశారు. శుక్రవారం విధులకు వచ్చిన సిబ్బంది.. ఇక డ్యూటీకి వచ్చేది లేదని అధికారులకు తెలిపారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన లేకపోయింది. దాంతో సిబ్బంది.. మంత్రి ఛాంబర్ కి తాళం వేసి వెళ్లిపోయారు. మంత్రి పేషీకి వేసిన తాళం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది.సిబ్బంది విధులకు హాజరుకాకపోవడంతో అధికారులు కూడా మంత్రి ఛాంబర్ కి రావడం లేదు. క్యాంపు కార్యాలయం వద్దే విధులు నిర్వహించే పరిస్థితి ఏర్పడింది. ఏకంగా సెక్రటేరియట్ లోని మంత్రి పేషీ మూతబడటం సంచలనంగా మారింది. ఛాంబర్ కి తాళం వేయడంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. పరిపాలనకు సంబంధించిన అనేక కార్యక్రమాలు ఆగిపోయాయి. దాంతో అధికారులు మంత్రి క్యాంప్ ఆఫీసులో, ఎక్కడ వీలైతే అక్కడ విధులు నిర్వహిస్తున్నారు..

## తీహార్ జైల్లో లొంగిపోయిన మాగుంట రాఘవ

ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితుడు మాగుంట రాఘవ తీహార్ జైల్లో లొంగిపోయాడు. ఈ కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో రాఘవ ఉన్నాడు. అయితే తన భార్య అనారోగ్యంతో బాధపడుతోందని బెయిల్ మంజూరు చేయాలని ఢిల్లీ హైకోర్టును రాఘవ అభ్యర్థించాడు. రాఘవ భార్య హాస్పిటల్ రికార్డుల పరిశీలించిన తరువాత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ హైకోర్టు నిర్ణయంపై ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. మధ్యంతర బెయిల్ పరిమితిని కుదించి.. జూన్ 12న సరెండర్ కావాలని రాఘవను సుప్రీంకోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో నిందితుడు జైల్లో లొంగిపోయాడు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఫిబ్రవరి 10న రాఘవను ఈడీ అరెస్ట్ చేసింది. సౌత్ గ్రూప్‌లో కీలక పాత్రధారిగా రాఘవను ఈడీ పేర్కొంది. ఢిల్లీలో పలు జోన్లకు రాఘవ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఈడీ ఆరోపించింది.



## ఐదు రోజుల పనిదినాలు మరో ఏడాది పొడిగింపు

అమరావతి: ఏపీ సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, కార్పోరేషన్‌లు, ఇతర ప్రభుత్వ సంస్థలలో అయిదు రోజులు పనిదినాలను మరో ఏడాది పోడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సచివాలయ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి మేరకు నిర్ణయం అంటూ వెల్లడించింది. ఈ మేరకు జీఏడీ సర్వీసెస్ సెక్రటరీకి సీఎం సెక్రటరీ కె ధనుంజయ రెడ్డి లేఖ పంపారు. వారానికి అయిదు రోజులుపాటు శని, ఆదివారాలు మినహాయించి ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.30 వరకు పనివేళలుగా వెల్లడించారు. ఈ నిర్ణయం ఈనెల 27 నుండి అమలులోకి వస్తుందని వెల్లడించారు.


Ph: 7660027682

SNEHA MACS Ltd

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017

మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా

5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ

గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం

H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004

Email: snehamacsltd@gmail.com

# ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం




గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శేకూరు గ్రామం లో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్– క్రాఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరిగింది బాలలందరికి సామాజిక న్యాయం, బాల కార్మికులను అంతం చేయండి! అనే నినాదం తో ర్యాలీ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకయ్య మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకురావటానికి ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్ద సంయుక్త ఆధ్వర్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. బాలలు చిన్న వయసులో పని చేయడం వలన అనారోగ్య సమస్యలకు గురవుతారు మరియు శారీరక, మానసిక, లైంగిక వేధింపులకు గురయ్యే అవకాశం ఉంది అని, అలాగే మానవ అక్రమ రవాణాకు కూడా గురవయ్యే అవకాశం ఉంటుందని గణాంకాలు తెలియజేస్తున్నాయి. కాబట్టి బాలలను చదివిద్దాం వారికి మంచి భవిష్యత్తును అందిద్దాం అని సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేకూరు గ్రామ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు బాలలను పనిలో పెట్టడం నేరమని, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా గ్రామ బాలల రక్షణ కమిటీ మరియు బాలల పంచాయతీ సభ్యులు పనిచేయాలని కోరుతూ, మన గ్రామాన్ని బాలల స్నేహ గ్రామముగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్– క్రాఫ్, జిల్లా కో– ఆర్డినేటర్ జి. వెంకయ్య, ఉన్నత పాఠశాల సిబ్బంది సుబ్బారావు, ఆరోగ్య పర్యవేక్షకులు కుమార్, సచివాలయం జి. రాధిక, అంగన్ వాడీ కార్యకర్తలు భవానీ, రత్నకుమారి, సుజాత, ఆశా వర్కర్లు, గ్రామ వాలంటీర్లు, గ్రామ పెద్దలు బాలల పంచాయతీ బాలలు తడితరులు పాల్గొన్నారు.

## ధనియాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



పామూరు : ప్రజాపాలన ప్రతినిధి: శ్రీరామ్ టైర్స్ అండ్ వీల్ అలైన్మెంట్ అధినేత ధనియాల మాల్యాద్రి చౌదరి శ్రీమతి రత్నమ్మ దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ చౌదరి, సిద్ధపల్లి వాస్తవ్యులు మచ్చ కొండయ్య శ్రీమతి ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె వెంగమాంబ ల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి పామూరులోని పువ్వాడి కన్వెన్షన్ హాలులో అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వివాహ వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ముత్యాల పందిరిలో వేదమంత్రాలు నడుమ పచ్చని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో దారపనేని జనార్దన్ రావు, ధనియాల గాంధీ,మధువన్ గ్రూప్ ఆఫ్ ఎండి కాకర్ల నాగేశ్వరరావు, కాకొల్లు వెంకటరత్నం, దుగ్గినేని వెంకట్ ,రాయవరపు రత్నం, కాకర్ల మహేష్, కాకొల్లు సాయిబాబా, గురువారెడ్డి, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి)ధనియాల కుటుంబ సభ్యులు, కాకర్ల కుటుంబ సభ్యులు, కా కొల్లు వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టల్ పై అధికారులు తనిఖీలు నిర్వహించాలి




విజయవాడప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టలపై తనిఖీలు నిర్వహించాలని కర్నూల్ లో జరిగిన విలేకరుల సమావేశంలోరెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేసి 70 వేల నుంచి 3 లక్షల వరకు డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా నాణ్యమైన భోజనం పెట్టకుండా జైలు కంటే దారుణంగా కార్పొరేట్ విద్యాసంస్థలు హాస్టల్ నిర్వహణ ఉందని జిల్లాలో అధికారులకు తెలిసిన కూడా ఏరోజు తనిఖీ చేసిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత కఠినమైన నిర్ణయాలు తీసుకున్న కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రము ఇష్టారాజ్యంగా ఎంసెట్, జే మెయిన్స్, ఐఐటి, నీట్, ఎన్ 120, చైనా బ్యాచ్ ఇలా రకరకాల పేర్లతో విద్యార్థులను ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు చదువుల పేరుతో విద్యార్థులను మానసిక వేదనకు గురి చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై రాష్ట్ర స్థాయి అధికారులు దృష్టి పెట్టి రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టల్ పై తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం తోపాటు అనేక విషయాలు బయటపడతాయని తక్షణమే అధికారులు పై తనిఖీలకు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు శివరామ్ పట్టణ అధ్యక్షులు శశి కుమార RSU నాయకులు విక్రమ్. శివానంద్

## ఐతంలో ముగిసిన 14వ "ఆంధ్ర బెటాలియన్ కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్"

**శ్రీకాకుళంలో వేడుకలు ఘనంగా జరిగాయంటూ కితాబిచ్చినకమాండింగ్ఆఫీసర్ అమిత్ బెనర్జీ**

**విద్యార్థులు దేశ సంరక్షణ బాధ్యతలను తీసుకోవటం ఆనందదాయకం – కెప్టెన్ వంగ మహేష్**



టెక్కలి ప్రజాపాలన ప్రతినిధి: :14వ ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి శ్రీకాకుళం వారు కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంట్ టెక్కలి లో నిర్వహించినట్లు కమాండింగ్ ఆఫీసర్ అమిత్ బెనర్జీ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం ముగింపు కార్యక్రమాలను, ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు జరిగాయని, శ్రీకాకుళంలో వేడుకలు ఘనంగా జరిగాయని, కళాశాలలో 735 ఎన్.సి.సి క్యాడేట్స్, 30 మంది ఎన్జీవోస్, జేసివోస్ తో పాటు ఎన్.సి.సి అధికారులతో ఈ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించామన్నారు. తల సైనిక్ క్యాంప్, ఇంటర్ డైరెక్టరేట్ సర్వీస్ షూటింగ్ పోటీలకు మూడు జిల్లాలలో గల ఐదు బెటాలియన్ల నుండి ఎన్.సి.సి విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. క్యాంప్ డిప్యూటీ కమాండెంట్, కెప్టెన్ డాక్టర్ వై పోలినాయుడు, అడ్జుటెంట్ కెప్టెన్ వంగ. మహేష్, సుబేదార్ మేజర్ సుభాష్ చంద్, ఇతర ఎన్.సి.సి అధికారులు తో పాటు ఐతం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు, సెక్రెటరీ ఎల్.ఎల్ నాయుడు, డీన్ ప్రొఫెసర్ డి విష్ణుమూర్తి ఈ శిక్షణ క్యాంపును అన్ని వసతి ఏర్పాట్లను కల్పించినట్లుగా తెలిపారు. క్యాంపులో నిర్వహించిన వివిధ క్రీడలలో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానం వచ్చిన వారికి ఎన్.సి.సి మెడల్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశామని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించామని తెలిపారు. అనంతరం కెప్టెన్ వంగ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు దేశ సంరక్షణ బాధ్యతలను తీసుకోవటం ఆనందంగా ఉందని, విద్యార్థులందరూ ఉన్నతమైన స్థానంలో నిలవాలన్నారు.

## విద్యార్థుల భవితకు బంగారు బాటలు జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యం



బుచ్చి టౌన్ :ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయడానికే పాఠశాల ప్రారంభమైన తొలిరోజే జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశామని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి డిజిటల్ బోధన అందించడానికి స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయినుండే ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి టోఫెల్ సర్టిఫికెట్లు కూడా జారీ చేయనున్నామని తెలిపారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థినిలు బడి మాని వేయకుండా ప్రతి మండలంలోని ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా మార్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.పెంచలశ్యాం, మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు మన్నేపల్లి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుజాత,జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, నగర పంచాయతీ కౌన్సిలర్స్ మోర్ల జయంతి, మల్లారెడ్డి,యానాదిరెడ్డి, సత్యనారాయణ, సి.ఆర్.పి. ఎస్.మల్లేశ్వర్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు గుంటూరు వెంకటేశ్వర్లు, ప్యారెట్స్ కమిటీ సభ్యులు లక్ష్మీ ఉమా, జయలక్ష్మి, కల్పన, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ చేపట్టిన వారాహి యాత్రకు ప్రజలతో పాటు దుర్గమ్మ అనుగ్రహం ఉంటుంది: పోతిన మహేష్



విజయవాడప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం సెక్షన్ 30 అమల్లోకి తీసుకొచ్చినంత మాత్రాన వారాహి యాత్ర కు ఎటువంటి అడ్డంకులు సృష్టించలేరు.రాష్ట్రంలో వైసిపి నాయకులు సభలు సమావేశాలు పెట్టుకున్నప్పుడు లేనటువంటి ఆంక్షలు జనసేన పార్టీ నాయకులు సమావేశాలు పెట్టినప్పుడు ఎందుకు గుర్తుకొస్తున్నాయని వారాహి యాత్రను విజయవంతం చేస్తాం .వైసిపి పతనం కూడా కత్తిపూడి సభ నుంచే ఆరంభం అవుతుంది . జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ. పోతిన మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర విజయవంతం కావాలని ఘాట్ రోడ్డు ఎంట్రన్స్, టోల్ గేట్ వద్ద ఉన్న కామధేను అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది అనంతరం వారాహి యాత్ర కి సంబంధించి పోస్టర్ రిలీజ్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ఈనెల 14 తారీకు నుంచి పవన్ కళ్యాణ్ చేపట్టబోయే వారాహి యాత్ర విజయవంతం కావాలని అదేవిధంగా ప్రజా సమస్యలు తీరాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఈ రాష్ట్రానికి రాజధాని రావాలని వైసిపిముక్తాఆంధ్ర ప్రదేశ్ కేవలం పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమని ఎప్పుడైతే ఈ రాష్ట్రం నుంచి వైసీపీ ప్రభుత్వాన్ని పారధోలతామో అప్పుడే ఈ రాష్ట్రంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అవినీతి పూర్తిస్థాయిలో ప్రక్షాళన జరుగుతుంది అని అదే విధంగా ఈ రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు వస్తాయని తద్వారా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే గొప్ప సంకల్పంతో పవన్ కళ్యాణ్ చేపట్టినటువంటి వారాహి యాత్ర విజయవంతం కావాలి అమ్మవారి పాదాలు చెంత 108కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని, వారాహికి ఎటువంటి అడ్డంకులు అవాంతరాలు ఉండకూడదని యాత్ర సజావుగా సాగాలని అమ్మవారిని జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు మనస్ఫూర్తిగా ప్రార్థించామని అదేవిధంగా మాతో పాటుగా శైవ క్షేత్రం నుంచి స్వామీజీలు వచ్చి పవన్ కళ్యాణ్ యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని వారికి మా ధన్యవాదాలుతెలియజేసుకుంటున్నాను అని అదేవిధంగా రాష్ట్రంలో వైసిపి నాయకులు సభలు సమావేశాలు పెట్టుకున్నప్పుడు లేనటువంటి ఆంక్షలు జనసేన పార్టీ నాయకులు సమావేశాలు పెట్టినప్పుడు ఎందుకు గుర్తుకొస్తున్నాయని మీరు ఈ సమయంలో సెక్షన్ 30 అమల్లోకి తీసుకొచ్చినంత మాత్రాన ఈ యాత్రకు ఎటువంటి అడ్డంకులు సృష్టించలేరని జనసేన సైనికులకి నాయకులకి వీర మహిళలకి పోలీసులంటే భయం లేదని జైళ్లు అంటే ఆందోళన లేదని కత్తిపూడి సభకి ఎటువంటి అడ్డంకులు సృష్టించిన వాటిని దాటుకుని లక్షలలో వెళ్లి వారాహి యాత్రను విజయవంతం చేస్తాం అని వైసిపి పతనం కూడా కత్తిపూడి సభ నుంచే ఆరంభం అవుతుందని ఈ సందర్భంగాహెచ్చరిస్తున్నానని జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని కూని చెయ్యాలని చూస్తే ఉపేక్షించేది లేదని మీరు జీవో నెంబర్ ఒకటి తీసుకొస్తే హైకోర్టు కొట్టేసిందని మీరు ఇవన్నీ మర్చిపోయి నియంతృత్వ పాలన చేయాలనుకుంటే మీరు మీకు ఇచ్చినటువంటి ఐదేళ్ల పరిపాలన గడువు పూర్తి కాకముందే ప్రజా వ్యతిరేకత వస్తుందని ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో శైవ క్షేత్రం నుంచి స్వామీజీలుహనుమత్ స్వామి. ఆత్మానంద స్వామి. సాయిసత్యానంద యోగి స్వామిగీ, , డివిజన్ అధ్యక్షులు పోట్నూరి శ్రీనివాసరావు, కొరగంజి వెంకటరమణ, మల్లేపు విజయలక్ష్మి, తిరుపతి అనూష బొమ్మ రాంబాబు ,రాము గుప్త, రెడ్డిపల్లి గంగాధర్., గన్ను శంకర్, వెన్నా శివశంకర్,కామల సోమనదం, బొలిశెట్టి వంశీకృష్ణ, ముద్దాన స్టాలిన్ శంకర్, మొబీనా, రావి సౌజన్య , , పాల రజిని, సాబిన్కర్ నరేష్, గంజి పవన్, శిరీష ,శనివారపు శివ, బుద్ధున ప్రసాద్, కూర్మా రావు, కొలిచేరి రమేష్, బొట్ట రవి, బొట్టా సాయి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారం తో నిరుపేద సోదరీ పెళ్లి కీ క్వింటల్ బియ్యం పంపిణీ



గోదావరిఖని ప్రజాపాలన ప్రతినిధి: జీఎం కాలనీ కీ చెందిన చెల్లి ఆసియ తబస్సుమ్ పెళ్లి కీ ఆలయ ఫౌండేషన్ తరుపున క్వింటల్ బియ్యం అందించడం జరిగిందిసోదరీ వివాహానికి సహాయం చేయాలని కోరగా స్పందించినమొహమ్మద్ రఫీ గారు( హైదరాబాద్ ) -1000సంగేమ్ శ్రీధర్- 1116బండి కొండల్ రావు -450 వంశీ -150మిత్రులకు ధన్యవాదాలు మీకు దేవుడి అశీసులు ఉండాలని కోరుకుంటూ....చెల్లమ్మ కీ ఆశీస్సులు అందించి,మీకు తోచిన సహాయం చేసి సోదరీ వివాహానికి అండగా ఉండాలని కోరుకుంటూసహాయం చేయువారు ఈ నెంబర్ లో సంప్రదించగలరు9849948592అయిత శివ కుమార్32 వ డివిజన్ కార్పొరేటర్, రామగుండం ఆలయ ఫౌండేషన్

## శ్రీరామ నామ నగర సంకీర్తన బృందం వారి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు బోగవల్లి తులసి రావు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ వన్ టౌన్ కే ఎల్ రావు నగర్ దీన దయ నగర్ దగ్గర ఉన్నటువంటి రామాలయం సాయిబాబా ఆలయం వద్ద. శ్రీరామ నామ నగర సంకీర్తన బృందం మరియు కృష్ణ గీత ఫౌండేషన్ గొల్లపూడి వారి ఆధ్వర్యంలో వేసవి భగవద్గీత శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం నాకు ముఖ్యఅతిథిగా విజయవాడ నగర మేయర్ . రాయన భాగ్యలక్ష్మి ,47 వ డివిజన్ కార్పొరేటర్. గోదావరి గంగ. మాజీ కార్పొరేటర్ డివి రమణ బాబు . పట్నాయక్ , అవ్వారు బుల్లబ్బాయి , బాలాజీ స్వీట్స్ అధినేత సుబ్బారావు. ఆలయ దర్శకర్త బయిన హేరంభ కుమార్ , ఎస్ ఏ ఎస్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సుబ్బారావు , హాజరయ్యారు. భగవద్గీత ట్రోఫీ పోటీల్లో నిర్వహించిన వారు మొదటి బహుమతి మరియు పూర్తి హాజరు బహుమతి చిలాసం శశికి ,రెండవ బహుమతి కుమారుడు వైష్ణవికి ,మూడవ బహుమతి చిరంజీవి రోహిత్ కి ,అందజేశారు పిల్ల రామారావుకి భగవద్గీత బోధించిన గురువుగారు కృష్ణ కిషోర్. కృష్ణ గీత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భగవద్గీత క్లాసులకు హాజరైన 80 మంది పిల్లలకు పరీక్ష పాడ్ మరియు పెన్ బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన. శ్రీరామ నామ నగర సంకీర్తన బృందం అధ్యక్షులు బోగవల్లి తులసి రావు , సెక్రెటరీ వడిపిన శివకుమార్ , కృష్ణ గీత ఫౌండేషన్ కృష్ణ కిషోర్.

## వారాహి యాత్రపై నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం..



గొల్లప్రోలు,: ప్రజాపాలన ప్రతినిధి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జూన్ 14వ తేదీ నుంచి చేపట్టనున్న వారాహి యాత్రను విజయవంతం చేయాలని పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి కోరారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారాహి యాత్రపై పిఠాపురం నియోజకవర్గం స్థాయిలో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ నర్సాపురం అసెంబ్లీ ఇన్చార్జి,రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం చైర్మన్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్ అవినీతి పాలన నుంచి విముక్తి కలిగించాలని వారాహి యాత్ర చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాక ఈ యాత్ర ప్రజా సమస్యలను తెలుసుకోవడమే ధ్యేయంగా సాగుతుందని తెలియజేసారు. .అనంతరం వారాహి యాత్ర అసెంబ్లీ సమన్వయకర్త చల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్రకు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ఇన్చార్జి పాలిశెట్టి చంద్రశేఖర్,పెద్దాపురం ఇన్చార్జి తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గ జనసైనికులు,వీరమహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రులను కాంట్రాక్టు పద్ధతిలోకి తీసుకోవాలి



పల్నాడుప్రజాపాలన ప్రతినిధి: క్రోసూరులో సోమవారం జగనన్న విద్య కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రోసూరులో ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణ రావు డాక్టర్ వైయస్ ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో 16 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రులుగా పని చేస్తున్న ఆరోగ్య మిత్రులను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య మిత్రులను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకొని హెచ్ఆర్ పాలసీ కల్పించి, క్యాడర్ కేటాయి ంచాలని ఆరోగ్య మిత్ర కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఆరోగ్య మిత్రుల పట్ల సానుకూలత వ్యక్త వ్యక్తపరిచి ముఖ్యమంత్రి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ధనుంజయ రెడ్డితో మాట్లాడి పరిష్కరించుకోవాల్సిందిగా శాసనమండలి సభ్యులు కేసు లక్ష్మణరావుకు సూచించడం జరిగింది ముఖ్యమంత్రి అనుకూలంగా సానుకూలంగా మాట్లాడి మా సమస్యలకు పరిష్కారం చూపినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి మా కొరకు కృషి చేసిన శాసనమండలి సభ్యులు లక్ష్మణ్ రావు కు రాష్ట్రంలో ఆరోగ్య మిత్రుల యొక్క సమస్యలను తెలియ జేసినందుకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఆరోగ్య మిత్రుల దళిత గిరిజన కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు, కార్యదర్శి జడ్డా కిరణ్ కుమార్ కాకాని అప్పారావు రాష్ట్ర నాయకులు ధన్యవాదాలు తెలిపారు

## అసెంబ్లీ టికెట్ ను స్థానికులకే కేటాయించాలి: భాగం గోపాలరావు



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి : 2024 సార్వత్రిక ఎన్నికలలో భీమునిపట్నం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ ను స్థానికులకే కేటాయించాలనీ మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి, వైసీపీ నాయకుడు భాగం గోపాలరావు డిమాండ్ చేశారు. విశాఖ నగరంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికలలో భీమునిపట్నం అసెంబ్లీ టికెట్టు స్థానికేతరులకు కాకుండా స్థానికులకే కేటాయించాలనీ ప్రెస్మీట్ ద్వారా ముఖ్యమంత్రిని కోరారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో భీమునిపట్నం నియోజకవర్గం నుండి గెలిచి పర్యాటక శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమునిపట్నంనకు ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. అలాగే స్థానికులను ముఖ్యంగా దళితులను పట్టించుకోలేదనీ అన్నారు. స్థానికేతరుడు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారి ఇంట్లో నాలుగు పదవులు ఉంచుకున్నారనీ తెలియజేశారు. ఎక్కడ నుండో వచ్చి విద్యావ్యాపారము చేసుకుంటున్న వ్యక్తికి, స్థానికులకు కాదని టిక్కెట్టు ఇవ్వడము భావ్యము కాదన్నారు. స్థానికేతరులకు టిక్కెట్టు ఇవ్వడం వలన స్థానికులను పట్టించుకోవడం లేదనీ తెలిపారు.

## " జగనన్న విద్యా కానుక "ను పంపిణీ చేసిన సర్పంచ్ అంచుల రామాంజనేయులు



రాజుపాలెం ప్రజా పాలన ప్రతినిధి :రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామంలో గల ఎలిమెంటరీ స్కూల్లో జగనన్న విద్యా కానుక ను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు గారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విద్య వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు చేసిన ఘనత ఒకే ఒక్క ముఖ్యమంత్రి మన జగన్మోహన్ రెడ్డి గారి మాత్రమేనని ఈ సందర్భంగా కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ గలభా ధనలక్ష్మి గారు, గ్రామ సచివాలయం కన్వీనర్ వెపూరి స్వామి శంకర్ రావు గారు, గ్రామ పెద్దలు అంచుల పుల్లయ్య గారు, గలభా బుల్లి బాబు గారు, సెక్రటరీ ముక్తార్ గారు, వెల్ఫేర్ అసిస్టెంట్ నవ్య, హెచ్ఎం భాను గారు, స్కూల్ టీచర్స్ మరియు తదితరులు.

## అప్రెంటిస్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం



మచిలీపట్నం జూన్ 12: ప్రజాపాలన :మచిలీపట్నం సోమవారం బెల్ కంపెనీ లో అప్రెంటిస్ విద్యార్థి బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం పాల్పడ్డ సంఘటన సంచలనం సృష్టించింది. కారు అద్దంలో చూసుకుంటూ బ్లేడ్ తో గొంతు కోసుకుంటున సమయం లో స్థానికులు కేకలు వేయడం భయంతో పరుగులు తీశాడు. గుడ్లవల్లేరు కాలేజ్ లో ఐటిఐ పూర్తి చేసుకున్న అనంతరం మచిలీపట్నం బెల్ కంపెనీలో అప్రెంటిస్ చేస్తున్నాడు. తన తోటి విద్యార్థులకు కంప్యూటర్ ఇస్తున్నారు తనకి కంప్యూటర్ ఇవ్వడం లేదు అని మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని సమాచారం. చికిత్స నిమిత్తం చిలకలపూడి పోలీసులు 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## టీడీపీ కార్యకర్త చిన్న గంగిరెడ్డి ఆకస్మిక మరణం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 12 (ప్రజా పాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామానికి చెందిన నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తండ్రి గంగిరెడ్డి చిన్న గంగి రెడ్డి సోమవారం నాడు ఆకస్మికంగా మృతి చెందారు.గంగిరెడ్డి మరణం వార్త విన్న వెంటనే నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హుటాహుటిన రెడ్డిపాలెం గ్రామం చేరుకొని చిన్న గంగిరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదారుస్తూ...చిన్న గంగిరెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి,ఇమిడిశెట్టి కాశయ్య,సైదుల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్ లో అన్నదానం

**హాజరైన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 12: స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్ ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సోమవారం కీర్తిశేషులు బండారు నాగేశ్వరరావు, బేబీ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జగ్గంపేట మండల తెలుగు రైతు ఉపాధ్యక్షులు బండారు నాని ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన భోజనాలను జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ పేదలకు వడ్డించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదవారికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్న క్యాంటీన్ లు నిర్వహిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేయడం కూల్చివేయడం దురదృష్టకరమని కానీ తెలుగుదేశం ప్రభుత్వం అప్పటినుండి పోరాటాలు చేస్తూ అన్నం పెట్టి నిరసనలు తెలియజేయడం చేసిన ఈ ప్రభుత్వం ఎక్కడ స్పందించలేదనిఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం సంతకు సుధీర ప్రాంతాల నుంచి వచ్చే పేదవారి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సోమవారం ఇక్కడ అన్నదానం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, బండారు నాని, దాపర్తి సీతారామయ్య, రాయి సాయి, దేగల సత్తిబాబు, ఎండి కాజా, నే దూరి గణేష్, బోండా రాజేష్, కోదూరి రమేష్, పంపన బోయిన అప్పాజీ, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, పుర్రె వీరబాబు, కొండ్రోతు క్రిష్, నాగిరెడ్డి అనిల్, ఈశ్వర్, కేసు బోయిన చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## నాకు, నా కుటుంబానికి ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

**ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బొల్లి శెట్టి.వెంకటేష్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 12 (ప్రజా పాలన ప్రతినిధి): నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉందని నన్ను చంపాలని చూస్తున్నారని నరసరావుపేటకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బొలిశెట్టి వెంకటేష్ మీడియా సమావేశంలో తెలిపారు. సోమవారం పట్టణంలోని తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూఅస్తి గొడవల వివాదం లో నన్ను చంపేస్తాం అని అంటున్నారని పట్టణ పరిధిలోని ప్రముఖ కళాశాల డైరెక్టర్ ఏలూరి.ప్రసాద్ కు తనకు మధ్య కొన్ని అస్తి గొడవలు ఉన్న మాట వాస్తవమేమని,గత కొన్ని రోజుల గా ప్రసాద్ అతని అనుచరులు నా పై దాడి చేయటానికి ప్రయత్నం చేస్తున్నార ని అన్నారు.నేను అప్పు ఉంటే చట్ట ప్రకారం తిరిగి ఇవ్వటానికి సిద్ధం గా ఉన్నా. ఇప్పటికే కోటి అరవై ఐదు లక్షల రూపాయలు విలువగల ఆస్తిని అతని పేరుపై రిజిస్ట్రేషన్ చేశానని తెలిపారు ఇంకా నాకు రెండు కోట్ల రూపాయల రావాలని ఇబ్బందులు గురి చేస్తున్నారని వెంకటేష్ అన్నారు.న్యాయస్థానం లో ఉన్న నా ఇంటి పై దాడి చేసి ఇంటిలో వెళ్లకుండా ఎలురి.ప్రసాద్ అడ్డుకున్నాడ ని , నన్ను ,నా కుటుంబ సభ్యులను ఎక్కడ కనిపిస్తే అక్కడ మర్డర్ చేస్తాం అని బెదిరిస్తున్నారు. నాకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత ప్రసాద్ దేనని అన్నారు. గతంలో పట్టణంలోని వైశ్య ప్రముఖులు వైశ్య పెద్దలు తో మాట్లాడామని రాజీకి రాకుండా ఈ విధంగా నన్ను ఇబ్బంది పెడుతున్నాడని అన్నారు. నాకు చాలామంది డబ్బులు ఇవ్వాలని నేను చాలా ఇబ్బంది పడుతున్నానని నిజంగా న్యాయపరంగా ప్రసాద్ కి డబ్బులు ఇవ్వాలంటే చెప్పమనండి న్యాయపరంగా ఎంతైనా ఇస్తాను కానీ ఇచ్చిన డబ్బులు ఇంకా రావాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నాడు. ఈ విషయమై పల్నాడు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తానని నాకు నా కుటుంబానికి రక్షణ కల్పించాలని వెంకటేష్ కోరారు.

## రూ 2.5 లక్షల విరాళం అందించిన కొవ్వలి



నరసాపురం, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం సరిపల్లి పంచాయతీ పరిధిలోని పద్మశ్రీ కాలనీలో కోదండ రామాలయ నిర్మాణం , సీతా రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రముఖ సిద్ధాంతి సుదర్శనం శేషాచార్యులు శిష్య బృందం పర్యవేక్షణలో సోమవారం ఆలయనిర్మాణ ప్రధాన దాత కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా కోదండ రామాలయ నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారు. కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు తమ కోరిక మేరకు కోదండ రామాలయ నిర్మాణం నిమిత్తం రూ. 2.5 లక్షల విరాళాన్ని అందజేసి ఆలయ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడుకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రాలతో వేద పండితుల ఆధ్వర్యంలో ఆయనకు ఆశీస్సులు అందజేశారు.

### జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేసిన మొండితోక జగన్ మోహన్ రావు,ఎం.ఈ.ఓ బాలాజీ



నందిగామ జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ప్ర భుత్వం చేపట్టిన జగనన్న విద్యా కానుక కిట్లను సో మవారం రాష్ట్రవ్యాప్తంగా బడిగంట మోగిన రోజే వి ద్యార్థినీ వి ద్యా ర్థు ల కు అందజేయుటకు శ్రీకారం చు ట్టింది దానిలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జగనన్న విద్యా కానుక కిట్లను వి ద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే జగన్మోహన్రావు ఎంఈఓ బాలాజీ నాయక్ ఆర్డిఓ రవీంద్రరావు పంపిణీ చే శారుఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరే ట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీపడేలా మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తూ వారి చదువుల భారాన్ని వైయస్ జగన్ తన భుజాలకెత్తుకున్నారని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో, మార్కెట్ యార్డు చైర్మన్ మహమ్మద్ మ స్తాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్న మ్మ, పట్టణ పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్, , ప్రధానోపాధ్యా యులు సిహెచ్ విజయలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఓర్సు భవాని, బెజవాడ సౌజన్య తదితరులు పాల్గొ న్నారు.

## విద్యను మించిన బలమైన శక్తి మరొకటి లేదు: మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శ్రీరామ్ సుబ్బారావు



జగ్గయ్యపేట జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో శ్రీ మార్కండేశ్వర స్వామి వారి దేవాలయ వీధిలో గత 40 రోజులుగా వేసవి కాలం సందర్భంగా అక్షర ప్ర గతి ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహిస్తున్నస్పోకెన్ ఇం గ్లీష్ %d% కమ్యూనికేషన్ స్కిల్స్ వేసవి విజ్ఞాన శిబిరం ఉ చిత శిక్షణ తరగతులు ముగింపు సభలో టిడిపి జాతీ య కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజ గో పాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సు బ్బారావు పాల్గొని పరీక్షల పాడ్స్, పెన్నులు, జామెం ట్రీ బాక్సను బాలలకు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూఎవరినైనా అత్యంత ప్రతిభా శీలులుగా, ప్రభావ వంతులుగా చేయగలిగిన శక్తి వి ద్యకు మాత్రమే ఉన్నదని, విద్యార్థులు చదువులపట్ల అత్యంత శ్రద్ధ వహించటం ద్వారా ఉన్నతమైన స్థానా లకు ఎదగవచ్చునని అన్నారుఈ కార్యక్రమంలో దా తలు లిటిలేంజిల్స్ స్కూలు ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పరీ క్షల ప్యాడ్స్ వితరణగా అందజేసినయాపిల్ శ్రీనివాస్, ఫౌండేషన్ ఆర్గనైజర్లు రచ్చాశ్రీను, గోసిక శ్రీను, గంజి కొండలు,శ్రీనివాసరావు, ప్రవచన పాంచజన్య డాక్టర్ వడ్డేపల్లిశ్రీనివాసరావు, విశ్వభారతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జెల్లా తిరుపతిరావు, స్థానికనాయకు లు మేకా వెంకటేశ్వర్లు, పున్న ఉపేంద్ర, రచ్చా రామా రావు,రచ్చా వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూన్ 12 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ ము త్యాలమ్మ తల్లి మరియు నాంచారమ్మ తల్లి విగ్రహ ప్ర తిష్ట మహోత్సవాలలో శాసనసభ్యులు డాక్టర్ మొం డి తోక జగన్ వోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుముందుగా విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుకి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయ నను శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజే శారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, సొసైటీ అ ధ్యక్షులు రాయల జానకిరామయ్య తదితరులు పా ల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 13, జూన్ 2023

# ఉద్యోగాలు హుష్‌కాకి

ఓవైపు భారత ఆర్థికవ్యవస్థ అభివృద్ధి బాటలో ఉంటే, మరోవైపు దేశంలో అంతులేని నిరుద్యోగం ఉన్నది. ఏమిటీ ఆంతర్యం? దీనిని పరిశీలిద్దాం. ఏ దేశమైనా అభివృద్ధి చెందుతున్నదంటే ఆ దేశ శ్రామికశక్తి వ్యవసాయరంగం నుంచి పారిశ్రామిక, సేవారంగాల్లోకి వెళ్తుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతూ, తలసరి ఆదాయాన్ని పెంచుకుంటుంది. కానీ, దీనికి విరుద్ధంగా భారతదేశంలో ప్రస్తుతం పారిశ్రామిక రంగాల నుంచి శ్రామికశక్తి వ్యవసాయరంగం వైపు పయనిస్తున్నది. ఇదో విచిత్రమైన పరిణామం.సీఎంఈ, సీఈడీఏ నివేదికల ప్రకారం 2016-17 నుంచి 2021-22 మధ్యకాలంలో తయారీ రంగంలో శ్రామికుల సంఖ్య 5.2 కోట్ల నుంచి 2.7 కోట్ల మందికి తగ్గిపోయింది. అంటే దాదాపు 50 శాతం తగ్గుదల. టెక్స్‌టైల్స్, నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో ఉపాధి క్షీణత ఎక్కువగా కనిపిస్తున్నది. 2016-17 నుంచి 2021-22 మధ్య కాలంలో ఒక్క టెక్స్‌టైల్స్ రంగంలోనే శ్రామికుల సంఖ్య 1.2 కోట్ల నుంచి 55 లక్షలకు పడిపో యింది. గమ్మత్తైన విషయం ఏమంటే లేబర్ ఇంటెన్సివ్ సెక్టార్ నుంచి క్యాపిటల్ ఇంటెన్సివ్ వైపు భారత ఆర్థికవ్యవస్థ పయనిస్తున్నది. ఇది ప్రమాదకరమైన పరిస్థితి. నూతన మెషినరీ, టెక్నాలజీల ద్వారా వస్తు ఉత్పత్తి జరుగుతున్నది. పెద్ద పెద్ద పెట్టుబడిదారుల చేతిలో బడా పారిశ్రామిక సంస్థలు ఉండటం కారణంగా శ్రామిక జనాభాకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోయినా, వృద్ధిబాటలో ఆర్థికవ్యవస్థ పరుగులు పెడుతుంది. దీంతో శ్రామిక జనాభా వ్యవసాయరంగం వైపు తిరిగి వెళ్తున్నారు. దేశంలో నిరుద్యోగం ఆకాశాన్ని తాకుతున్నది. 2018లో ఉత్తరప్రదేశ్‌లో ఐదవ తరగతి అర్హత కలిగిన 62 టెలిఫోన్ మెసెంజర్ పోస్టులకు 92 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన నిరుద్యోగులు కూడా ఉన్నారు. అలాగే రేల్వే గ్యాంగ్‌మెన్, పోర్టర్ వంటి 67 వేల పోస్టులకు 1.9 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని హెూటల్స్‌లో 4వ తరగతి అర్హత కలిగిన వెయిటర్ వంటి పోస్టుకు కూడా డిగ్రీ చదివిన వారు వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకోవడం విస్మయం కలిగిస్తున్నది. దీన్నిబట్టే నిరుద్యోగం ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. గత యూపీఏ ప్రభుత్వం నుంచి నేటి ఎన్డీయే ప్రభుత్వం వరకూ నిరుద్యోగాన్ని పెంచే విధానాలే తప్ప తగ్గించే విధానాలను తీసుకురావటం లేదు. మేక్ ఇన్ ఇండియా, పీఎల్ఐ వంటి పథకాలు ఎన్ని వచ్చినా దేశంలో శ్రామిక జనాభాకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించటం లేదు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ఉచితాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న క్రమంలో కొంతమేరకు ఉపశమనం కలుగుతున్నది. కానీ, ఇది తాత్కాలికమే. పలు రాష్ట్రాల్లో దేశ సగటు కంటే మూడు రెట్లు అధికంగా నిరుద్యోగం నమోదవుతు న్నది. ఏటా 1.2 కోట్ల మంది శ్రామిక జనాభాలో కొత్తగా చేరుతున్నారు. వీరిలో 55 లక్షల మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. 2021-22లో ఉద్యోగం కోసం వెతుకుతున్న వారు సుమారు కోటి మంది ఉండగా, కేవలం పది లక్షల మందికి మాత్రమే ఉపాధి లభించిందని గణాంకాలు వెల్లడించాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యావ్యవస్థలో ఒకేషనల్ కోర్సులను అభివృద్ధి పరచాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. భారీ పెట్టుబడి, మెషినరీ, టెక్నాలజీ ద్వారా ఉత్పత్తి చేసే రంగాలకు ప్రాధాన్యం తగ్గించి, లేబర్ ఇంటెన్సివ్ సెక్టార్లకు ప్రాధాన్యం పెంచాలి. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాన్ని, సబ్జెక్టులను ప్రవేశపెట్టాలి. ఖాళీ పోస్టులను భర్తీచేయాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. నూతన టెక్నాలజీని అభివృద్ధి పరచాలి. ప్రభుత్వ విధానాలను సమీక్ష చేసుకొని, శ్రామిక శక్తి ద్వారా ఉత్పత్తిరంగాల్లో వస్తూత్పత్తికి ప్రాధాన్యం పెంచాలి.ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థాపించే పరిశ్రమలు యువ జనాభాకు, శ్రామిక శక్తికి పెద్దపీట వేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. తద్వారా నిర్మాణాత్మక రీతిలో, శాశ్వత ప్రాతిపదికన ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు. కేవలం సేవారంగం, రియల్ ఎస్టేట్ ద్వారా వచ్చే ఆదాయం, అభివృద్ధి తాత్కాలికమే అని గుర్తించాలి. ప్రజల జీవితాల్లో నిజమైన అభివృద్ధి అంటే వారి తలసరి ఆదాయం పెరగటమే. జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. ద్రవ్యోల్బణం తగ్గాలి. ధరలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అండ గా కాకుండా, పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే విధానాలకు అనుగుణంగా పథకాలను ప్రవేశపెట్టాలి.

# కొత్త చిక్కుల్లో ట్రంప్

అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారం లో ఉన్నప్పుడే కాకుండా, అధికారం నుంచి దిగిపోయిన తర్వాత కూడా వివాదాలతో వార్తలకెక్కుతున్నారు. అయితే, తాను మళ్ళీ పోటీ చేయాలని నిర్ణయించుకోవ డంతో తన ప్రతిష్టను దెబ్బతీయడానికి డెమోక్రాట్లు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారంటూ ఆ యన ఎదురు దాడి చేస్తున్నారు. ట్రంప్ అధికారం నుంచి దిగిపోయేముందు పార్లమెంటు భవనంపై దాడికి తన అనుచరులను పురికొల్పినట్టు ఆరోపణలు వచ్చాయి. ఇటీవల ఒక పాప్‌సింగర్ తోఆయన వ్యవహా రం గురించి వార్తలు వచ్చాయి. ఆయనపై ఆ శృంగార తార దావా వేసింది. ఆ గొడవ ఇంకా సద్దుమణగక ముందే ప్రభుత్వ రహస్య పత్రాలను తన అధీనంలో ఉంచుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఇప్పుడు ఫెడరల్ విచారణ ప్రారంభమైంది. వచ్చే మంగళవారం ఆయన మియామీలోని కోర్టులో విచారణకు హాజరు కావల్సి ఉంది. అధికార రహస్యాలను దాచిపెట్టిన కేసులో కోర్టుకు హాజరు కానున్న అమెరికా తొలి అధ్యక్షుడు ట్రంపే. ట్రంప్ అమెరికా అధ్యక్షులందరికన్నా వివాదాస్పదునిగా పేరొందారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆయన చుట్టూ వివాదాలు ముసురుకున్నాయి. అప్పట్లో ఆయన నోటంట ఏ మాట వచ్చినా అది పెను వివాదాన్ని సృష్టించేది. ముఖ్యంగా తన ముందు అమెరికా అధ్యక్షునిగా వ్యవహరించిన బరాక్ ఒబామా పారిస్‌లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో భూతాపం సదస్సులో తీసుకున్న నిర్ణయాల వల్ల అమెరికాకి నష్టం కలిగిందని బహిరంగంగానే విమర్శించారు. ముఖ్యంగా, థర్మల్ కేంద్రాలను అనుమతించడం వల్ల కాలుష్యం పెరుగుతుందనే కారణంగా ఆనాటి పారిస్ సదస్సులో వాటికి వ్యతిరేకంగా సదస్సు తీర్మానం చేసింది. థర్మల్ కేంద్రాలు మూత పడితే దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని ట్రంప్ వాదించారు. అంతేకాకుండా ఒబామా నిర్ణయాల వల్ల వాణిజ్య రంగంలో చైనా అమెరికాను దాటుకునిపోతోందని కూడా వ్యాఖ్యానిం చారు. అది కూడా అప్పట్లో పెద్ద వివాదాన్ని రేపింది. చైనాని నియంత్రించేందుకు ట్రంప్ ప్రయత్నించిన మాట నిజమే కానీ, ఇరాన్‌పై ఆంక్షలు విధించడమే కాకుండా, ఇరాన్‌తో వాణిజ్యం చేసే భారత్‌వంటి దేశాల పై కూడా ఆంక్షలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఒబామా తీసుకుని వచ్చిన ఆరోగ్య పథకాన్ని రద్దు చేశారు.

# అడుగు జారుతున్న మోడీ అగచాట్లు !



ఇతర రాష్ట్రాలలో సర్వేలలో కూడా మోడీకి మద్దతు నలభై శాతం మించి వుండటం లేదు. అదే సమయంలో వ్యతిరేకులు, అసంతృప్తితో వున్నవారి శాతం అంతకంటే ఎక్కువగా వుంటున్నది. మహారాష్ట్ర లోనూ అదే అంచనా వచ్చింది. మరోవైపున మైనార్టీలలో అభద్రత, సామాజిక శక్తుల చలనం, ప్రతిపక్షాల ఐక్యత పెరుగుతున్నది. బిజెపి మతతత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఓట్లు చీలకుండా చూడాలనే భావన బలపడుతున్నది. బీహార్ రాజధాని పాట్నాలో జరిగే శిఖరాగ్ర సమావేశం దీనిపై స్పష్టమైన సంకేతాలివ్వవచ్చు. 450 స్థానాల్లో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థి నిలిచేలా చూడాలన్న నినాదం ఇందులో భాగమే, సాధ్యాసాధ్యాలు ఎలా వున్నా ఇది దేశంలో రాజకీయ వాతావరణాన్ని సూచిస్తున్నది. మే 28వ తేదీన అంగరంగవైభోగంగా ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటు నూతన భవనాన్ని ప్రారంభించారు. అయితే ఆ వెనువెంటనే బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరినీ పిలిపించి ఉపన్యాసం ఇచ్చిపంపారు. కాకుంటే లోక్‌సభ ఎన్నికలు రానుండగా జరిగిన ఈ సమావేశంలో ఆయన యుద్ధానికి దూసుకుపోదామని పిలుపిస్తారనుకుంటే ఆ ఉపన్యాస పాఠం మారింది. మీ రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలతో మంచి సంబంధాలు పాటించేలా జాగ్రత్తపడాలని ఉపదేశించారు. వారు ప్రాంతీయ సమస్యల విషయంలో వారి భావాలకు బిజెపి కూడా అండగా వుంటుందనే సంకేతం వెళ్లాలన్నారు. వాస్తవానికి పార్లమెంటు భవన ప్రారంభ సభలో మోడీ స్వయంగా తానే మాజీ ప్రధాని జెడిఎస్ అధినేత దేవెగౌడను అత్యంత ఆప్యాయంగా పలకరించారు. అత్యధిక ప్రతిపక్షాలు బహిష్కరించిన ఈ కార్యక్రమానికి దేవెగౌడతో పాటు ఎ.పి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, టిడిపి ఎంపీలు కూడా హాజరైన సంగతి తెలిసిందే. ఇదంతా ఊరికే పోలేదని గమనించాలి. కర్ణాటకకు తిరిగివెళ్లిన దేవెగౌడ బిజెపి ఏమీ అంటరాని పార్టీ కాదని ప్రకటించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దానితో పొత్తు పెట్టుకోవడం గురించి ఆలోచించవచ్చునన్నారు. ఇక ఎ.పి కి ఎంతో కాలంగా శూన్యహస్తం చూపిస్తున్న కేంద్రం హఠాత్తుగా రెవెన్యూ లోటు కింద రూ.10 వేల కోట్లు విడుదల చేసింది. ఇంతకాలం నిరాకరించిన అన్యాయాన్ని ప్రశ్నించే బదులు ఇది వైసిపి లొంగిపోయిన ఫలితమేనని టిడిపి విమర్శించింది. మోడీ, అమిత్ షాలను జగన్ పలుసార్లు కలుసుకోవడాన్ని తప్పు పట్టింది. కాని మరో రెండు రోజుల తర్వాత చంద్రబాబు నాయుడు స్వయంగా తానే వెళ్లి కలసి వచ్చారు. ఇది వచ్చే ఎన్నికల్లో పొత్తు కోసమని కథనాలు వస్తే ఇరు పక్షాలూ మౌనం పాటిస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కాగా 41.5కు తగ్గించి తొలిదశ పేరిట పూర్తిచేస్తామన్నట్టు కేంద్రం ప్రకటిస్తే దానిపై పరస్పరం కీచులాడుకుంటున్నాయి. ఇందుకోసం రూ.17 వేల కోట్లు మంజూరు చేస్తానని కేంద్రం తెలియజేసినట్టు రాష్ట్రం ప్రకటించింది. ప్రజలు ఘోషిస్తున్నట్టు పునరావాసానికి సంబంధించిన ప్రకటనేదీ వెలువర్చలేదు. ఇది కేంద్రానికి లొంగుబాటు అని టిడిపి అంటుంటే తమ ఘనత అని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నది. అంతేగాని నిధుల కోత, పునరావాసానికి ఎగనామం గురించి పట్టించుకోవడం లేదు. ఇదే సమయంలో తెలంగాణకు సంబంధించి లిక్కర్ కుంభకోణంలో బిఆర్‌ఎస్‌తో ఏదో రాజీకి రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. గత వారం రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగాల్లో బిజెపి పై విమర్శ బదులు కాంగ్రెస్‌పై దాడి పెరిగిందని పరిశీలకులు అంటున్నారు.

**అడుగు వెనక్కు**

తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఈ ప్రత్యేక కోణాన్ని అలా వుంచితే దేశవ్యాపితంగా బిజెపి నూతన వ్యూహాన్ని తీసుకుందని చెప్పే ఉదాహరణలు ఇంకా వున్నాయి. మూడో సారి కూడా తన్నుకుంటూ వచ్చేస్తామని పైకి చెబుతున్నా తాము నమ్ముకున్న బ్రాండ్ మోడీ పలచబడిపోయిందనీ ఓట్లను రాబట్టే శక్తి చాలడం లేదని సంఘ పరివార్ గ్రహించిన కారణంగానే ఈ కొత్త హడావుడి అంటున్నారు. ఆరెస్సెస్ అధికార పత్రికలోనే ఈ విషయం పరోక్షంగా అంగీకరించారు. మోడీ జనాకర్షణ, హిందూత్వ భావజాలం మాత్రమే అధికారం తెచ్చి పెడతాయనుకుంటే పొరబాటని ఆ పత్రిక పేర్కొంది. ఆయన ఒక్కసారి ప్రచారానికి వస్తే ప్రజలు ఓట్లు గుమ్మరిస్తారనే భ్రమలు కర్ణాటక అంతకు ముందు హిమాచల్ ప్రదేశ్ తొలగించాయి. ఫిబ్రవరిలో ఎన్నికల తేదీలు ప్రకటించడానికి ముందునుంచే మోడీ అక్కడ కాలికి బలపం కట్టుకు తిరిగారు. 19 సభలు ఆరు రోడ్ షోలు నిర్వహించారు. ప్రతిజ్ఞలు చేయించారు. ఇది గాక జెపి నడ్డా 16 రోడ్‌షోలు, స్మృతి ఇరానీ 19, రాజ్‌నాథ్ సింగ్ 4, హిమంత బిస్వాస్ శర్మ 16 రోడ్‌షోలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ తదితరులు కూడా విస్తారంగా తిరిగారు. అయితే విజయం సంగతి అటుంచి ఆ పార్టీ 31 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. మరి అమిత్ షా అదే పనిగా చెప్పుకున్న సోషల్ మీడియా నెట్‌వర్క్, సోషల్ ఇంజనీరింగ్, పన్నా ప్రముఖ్‌ల ప్రచారం ఏమైంది? అంతకుముందు మీడియా తన వంతు ప్రచారం చేసింది. ఆఖరుకు ఫలితాల తర్వాత కూడా కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి ఎంపికపై సిద్దరామయ్య, శివకుమార్ తగాదా చీలిక వరకూ వెళుతుందన్న వాతావరణం కల్పించింది. ఇవన్నీ ఎన్ని చేసినా వీటన్నిటిని బట్టి బ్రాండ్ మోడీ బలహీనమైందని తేలింది. ఆయన 46 సభల్లో పాల్గొంటే అందులో 15 మాత్రమే గెలవగలిగారు.

**పెరిగిన హడావుడి**

కళ్ల ముందు కనిపించే ఈ వాస్తవాలను రాజకీయంగా ఒప్పుకోవడం బిజెపి కి మరీ ముఖ్యంగా మోడీ కి తెలియని పని. ప్రచార పటాటోపం కొనసాగించడమే వారి మార్గంగా వుంటుంది. అందుకే ఆయన నమ్మకస్తుల మఠా లోపాయికారిగానే చర్చ చేసి చెప్పకుండా చేయాలనుకున్నది చేస్తుంది. తొమ్మిదేళ్ల పాలన వార్షికోత్సవాలను ఆర్భాటంగా చేయాలన్న ఆలోచనకు కొత్త ట్విస్టుతో ముందుకు తెచ్చింది. దేశవ్యాపితంగా 500 నియోజక వర్గాల్లో సభలు తలపెట్టింది. ఓటర్లను ప్రభావితం చేయగల అయిదు లక్షల ప్రముఖ కుటుంబాలను కలుసుకోవలసిందిగా రాష్ట్రాల విభాగాలకు ఆదేశాలు వెళ్లాయి. నటీనటులను, సెలబ్రటీలను కలుసుకోవడం ఇందులో భాగమే. దేశంలోని మొత్తం నియోజక వర్గాలను 144 క్లస్టర్లుగా విభజించి ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి ఎనిమిది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తారట. మోడీ హయాంలో హైవేలు ఇతర మౌలిక సదుపాయాలు గొప్పగా పెంచినట్టు చెప్పడానికి వికాస్ తీర్థ జరుపుతారు. గతంలో చారు పే చర్చ లాగే ఇప్పుడు టిఫిన్ పే చర్చ ప్రహసనం సాగిస్తారు, దేశంలో 51 జాతీయ స్థాయి ర్యాలీలు జరుపుతారు. ఎన్నికలు జరిగే అయిదు రాష్ట్రాలలో మోడీ మరోసారి ప్రచారంపై కేంద్రీకరిస్తారు. గతంలో ముఖ్యమంత్రులను మార్చడంలో కాంగ్రెస్‌ను గుర్తుచేసిన మోడీ నాయకత్వం ఆ పని విరమించింది. మరోవైపున రాష్ట్రాలలో మరీ దూకుడుగా వున్న అధ్యక్షులను మార్చే కార్యక్రమం ప్రారంభమైంది. ఉదాహరణకు తెలంగాణలో ఉత్తరాది తరహా పద్ధతులతో ఉద్రిక్తతలకు కారణమైన బండి సంజరుని మార్చడం గురించిన చర్చ వాస్తవ రూపం దాల్చుతుందంటున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చినా ప్రయోజనం లేదని వాపోతున్న డి.కె అరుణ, ఈటల రాజేందర్ వంటి వారికి పదవులు ఇచ్చి సంతృప్తిపర్చే తతంగం తప్పదంటున్నారు. ఎ.పి లోనూ టిడిపి నుంచి వచ్చిన నేతల ఒత్తిడి మేరకే చంద్రబాబును కలుసుకున్నట్టు చెబుతున్నారు.

**సర్వేల సారం**

అదానీ వ్యవహారంతో మొదలు పెట్టి అంతర్జాతీయం గానూ మోడీ ప్రభ మసకబారింది. అంతర్జాతీయ మీడియాలో వ్యతిరేక కథనాలను ఖండించడం ఒక పెద్ద కార్యక్రమంగా మారింది. ఇతర రాష్ట్రాలలో సర్వేలలో కూడా మోడీకి మద్దతు నలభై శాతం మించి వుండటం లేదు. అదే సమయంలో వ్యతిరేకులు, అసంతృప్తితో వున్నవారి శాతం అంతకంటే ఎక్కువగా వుంటున్నది. మహారాష్ట్ర లోనూ అదే అంచనా వచ్చింది. మరోవైపున మైనార్టీలలో అభద్రత, సామాజిక శక్తుల చలనం, ప్రతిపక్షాల ఐక్యత పెరుగుతున్నది. బిజెపి మతతత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఓట్లు చీలకుండా చూడాలనే భావన బలపడుతున్నది. బీహార్ రాజధాని పాట్నాలో జరిగే శిఖరాగ్ర సమావేశం దీనిపై స్పష్టమైన సంకేతాలివ్వవచ్చు. 450 స్థానాల్లో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థి నిలిచేలా చూడాలన్న నినాదం ఇందులో భాగమే, సాధ్యాసాధ్యాలు ఎలా వున్నా ఇది దేశంలో రాజకీయ వాతావరణాన్ని సూచిస్తున్నది. బిజెపికి అనుకూలం గా వుండే ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కూడా పార్లమెంటు ప్రారంభంలో స్వయంగా పాల్గొనకపోవడం యాదృచ్ఛికం కాదు. అదే సమయంలో వైసిపి, టిడిపి, జనసేన మూడు ప్రాంతీయ పార్టీలు తనకు అనుకూలంగానే వున్నాయి గనక ఏం చేయాలనే వ్యూహమథనం సాగిస్తున్నట్టు కనిపిస్తుంది. అందరినీ అందుబాటులో వుంచుకోవాలనేదే అంతిమంగా తమ రాజకీయ అవసరమనేది బిజెపి దాచుకోవడం లేదు. ఎటొచ్చి ఈ పార్టీలే తమ వైరుధ్యాలను తీర్చుకోవడానికి దానికి సాగిలబడుతుండటం రాష్ట్రానికి హాని కలిగిస్తున్నది. ఇప్పట్లో ఇది ఎలా ముగిసేది ఇంకా స్పష్టం గాకున్నా వారి వైఖరిలో మాత్రం మార్పు వచ్చే సూచనలు లేవు. తెలంగాణలోనూ రాజకీయ దృశ్యం ఎలాంటి మార్పులకు లోనవుతుందనేది జాగ్రత్తగా గమనించాల్సిన విషయం. అయితే తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణాదిన బిజెపి బలం పరిమితమే గనక ఎన్ని ఎత్తుగడలు వేసినా అధికారంలోకి రావడం గాని దేశవ్యాపితంగా బలాబలాల మార్పులో గాని పెద్ద ప్రభావం వుండదు. హిందీ రాష్ట్రాలు మరీ ముఖ్యంగా యు.పి, గుజరాత్ వంటి చోట్ల బిజెపిని నిలవరించడం కీలక కర్తవ్యమవుతుంది. బిజెపి ఆరెస్సెస్ కూటమి తమ బలహీనతను గుర్తించిందని వారి కదలికలు చెబుతున్నాయి. మరి కాంగ్రెస్, ఇతర లౌకిక ప్రాంతీయ పార్టీలు కూడా పైన చెప్పుకున్నట్టు అవగాహన పెంచుకుని అడ్డుకునే దిశలో సాగుతాయా అన్నదే భవిష్యత్తును నిర్దేశిస్తుంది. అదే సమయంలో అడుగు జారుతున్న సంఘ పరివార్ ముందుకు తెచ్చే విభజన రాజకీయాలను, విద్వేష ప్రయత్నాలను కూడా విఫలం చేయవలసి వుంటుంది.

# అతడు మహోజ్వలిత సృష్టి కర్త

అతడు మండే బొగ్గు మంటల నుంచి
పుట్టిన గని కార్మిక పుత్రుడు
అతడు దండకారణ్యాన్ని యుద్ధ క్షేత్రం గా
మార్చిన రివల్యూషనరి
అతడు సెలయేటి నీటి దారలను
పోరాట సముద్రా లకు చేర్చిన ప్రవాహి
అతడు ఆదివాసుల తుడుం మోతలకు
దిశా మార్గం చూపిన దూలదాద
అతడు అలివీన్ దుస్థలకు యుద్ధ
తంత్రాలను
నేర్పిన గేర్లా యోధుడు
అతడు నడిచిన నేల నుండి
మందు పాతర శబ్దా లను వెదజల్లిన
సాయుధుడు
అనగారిన బిడ్డల ఆకలి తిరేందుకు
కరువుదాడి సూత్రం తప్ప దన్న
ఎన్నెల కోన
అతడు సిక్కోలు ను నక్సల్బరి లను
మరిపించే
ఇంద్రవెల్లి ని రగిలించిన రగల్ జెండా
అరణ్యం లోని పక్షుల రెక్కలకు
చెట్ల కొమ్మ లకు ట్రిగ్గర్ లను అందించిన
బిగి పిడికిలి
అతడు సామాన్య మానవుని
లా మెదిలే మహెూజ్వల ప్రళయ ఘోషల
సృష్టికర్త
జనతనా సర్కార్ తో సామ్యవాద స్థాప నకు
అట్టడుగు నుంచి నాంది పలికిన
అగ్రగన్యుడు
అతడు అటవీ తెగలను
శోధించిన అన్వేషకుడు
గిరి బాషలను నేర్చిన పరిశోధకుడు
అతడు నరలోకపు యములకు చిక్కని
మృత్యుంజయ వీరుడు
కాలం నుంచి జనించిన కష్యపుడు
అతడు వేయి సూర్యుల్లను సృష్టించిన
విశ్వంబరుడు
లక్ష మెధల్లను కదిలించిన పొలిటికల్
జీనియస్
బెల్లంపల్లి నుండి బెంగాల్ దాకా
బొగ్గు బాయి నుండిబస్తర్ దాక
ఎర్ర కారిడార్ నిర్మించిన నిబద్దత నెరిగిన
కమ్యూనిస్ట్
అతడు పిడితుల పక్షాన పిడికిలెత్తిన ప్రజా
విముక్తి గేర్లా సైనిక చిరునామా
అతడు నిశ్శబ్దం గా కనిపిస్తూనే
అగ్నిపర్వత విస్పోటనాన్ని వెదజల్లే టెక్టోనిక్
అతడు మంజుందార్ ను మావో జెడాంగు
ను మించిన విప్లవ మహెూపధ్యాయుడు
మధ్య భారత మానవుల్లో తిరుగు బాటు
బాటలు వేసిన మార్గదర్శి అతడు,
కటకం భారత విప్లవోద్యమకెరటం.
(విప్లవోద్యమ నిర్మాత కటకం సుదర్శన్
(ఆనంద్ )కునివాళి)

**ఏబూసి, సెల్ :9849157969.**

# ప్రపంచమంతా అంబేద్కర్ కొనియాడుతుంటే ఏపీలో అంబేద్కర్ ని అవమాన పరుస్తున్నారు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 12 ( ప్రజా పాలన ప్రతినిధి )ప్రపంచం అంతా అంబేద్కర్ ను కొనియాడుతుంటే .., ఏపిలో మాత్రం అంబేద్కర్ కు అడుగడుగునా అవమానం జరుగుతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ఉన్నారు. సోమవారం మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ పల్నాడు ప్రాంత పర్యటనలో భాగంగా నరసరావుపేట లోని అంబేద్కర్ గారి కాంస్య విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మీడియా లో మాట్లాడుతూ వైసిపి పాలన లో దళితులకు ఎలాగూ రక్షణ లేదు.కనీసం అంబేద్కర్ విగ్రహం పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తున్నార ని ఘాటుగా విమర్శించారు.కోనసీమ జిల్లాలో దళితుల పై నిత్యం దాడులు జరుగుతున్నాయ ని ,బ్మంత్రి దాడిశెట్టి రాజా అండ తో దళితుల పై చెలరేగిపోతున్నారు.గోకవరం మండలంలో అంబేద్కర్ విగ్రహాన్ని కాపు సామాజిక వర్గం అడ్డుకుంది.కాపుల ఓట్ల కోసం వైసీపీ నాయకులు మంత్రి దాడిశెట్టి రాజా ప్రోద్బలంతో దళితుల పై దాడి చేశారు.ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ గారి ఆదేశాలు ప్రభుత్వం పట్టించుకోదా....?రేపు చలో రాజమహేంద్రవరం కు పిలుపునిస్తున్నాం.గోకవరం మండలం తిరుమలాయపాలెం లో బాధిత దళిత కుటుంబాలను పరామర్శిస్తాం.త్వరలో కోనసీమ లో మాలల ఆత్మ గౌరవ సభ పెట్టి ప్రభుత్వంపై కార్యాచరణ ప్రకటిస్తాం అని అన్నారు.. ఈ సమావేశం లో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ వుమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ధారా హేమా ప్రసాద్,నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు కోండ్రు విజయ్, నరసరావుపేట నియోజక వర్కింగ్ అధ్యక్షులు వుస్టెల జయ రావు,యూత్ అధ్యక్షులు సేవా సమ్యేలు,పట్టణ సెక్రటరీ మెడ బలిమి సాంబశివ, వినుకొండ నియోజక వర్గ ఇంచార్జీ కీర్తి పాటి వెంకటేశ్వర్లు, వినుకొండ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గుదిపూడి యేసురత్నం,బొల్లాపల్లి మండల అధ్యక్షులు పిట్టల గోవింద్ , గోదా నీలాంబ్రం ,రాగి సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన కళ్ళజోడ్లు అమ్మకాలు జరిపి ప్రజల మన్ననలు పొందండి : అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ



గుడివాడ : నూతన టైక్నలజీతో అందుబాటులోకి వచ్చిన జెమిని కళ్ళజోడ్లు షాపును సద్వినియోగం చేసుకోవలని అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అన్నారు. సోమవారం పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జెమిని అప్టికల్ షోరుమ్‌ను డా॥బండారు శ్యామ్‌కుమార్‌తో కలసి పిన్నమనేని బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెమిని కళ్ళజోడ్లు అమ్మకాలలో గత 70సం॥లుగా హెమంత్‌వెంకటకుమార్ తల్లిదండ్రులు ప్రజల మన్నలు పొందిన వ్యక్తులన్నారు. నూతన టైక్నాలజీతో నిపూణులైన వైద్యుల పర్యవేక్షణలో కళ్ళు పరిక్షలు నిర్వహించి కళ్ళజోడ్లు అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడివాడ పరిసరప్రాంతల ప్రజలు జెమిని అప్టికల్‌ను అందరించాలన్నారు. ఈకార్యక్రమంలో పిల్లల వైద్య నిపూణులు ఐఎంఏ గుడివాడ శాఖ కార్యదర్శి పిన్నమనేని శివరామకృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గోకవరంలో జగనన్న విద్యా కానుక కిట్ల (రాగి జావ) పంపిణీ



గోకవరం ప్రజా పాలన జూన్ 12: పాఠశాలలు పునః ప్రారంభమైన సోమవారం విద్యార్థులకు విద్యాకానుక కిట్ల తో పాటు రాగి జావ ను విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దాసరి చిన్న ధర్మరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక లో భాగంగా విద్యాకమిటీ చైర్మన్ కణితి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పల్లాల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లు గోకవరం మండల సచివాలయల కన్వీనర్ దాసరి రమేష్ , గోకవరం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర వీరబాబు చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయడం తో పాటు రాగి జావ ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ వైస్ చైర్ పర్సన్ చంద్ర పాటి వరలక్ష్మి , విద్యా కమిటీ డైరెక్టర్ మద్దాల లక్ష్మణరావు, షేక్ కరిమునిషా , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోలేటి రాంప్రసాద్ , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి రమేష్, సుంకర వీరబాబు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడం తో ఈ నెల 17 వరకు హాఫ్ డేస్ స్కూల్స్ నడపనున్నారు. కాగా పాఠశాలలు పునః ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులకు 'విద్యాకానుక' అందిస్తున్న జగనన్న ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 43,10,165 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ. 1,042.53 కోట్ల ఖర్చుతో విద్యా కానుక కిట్ల పంపిణీ చేయనున్నారు. విద్యా కానుక కిట్లలో బైలింగువల్ పాఠ్య పుస్తకాలు ( ఒక పేజీలో ఇంగ్లీష్ మరో పేజీలో తెలుగులో పాఠ్యాంశాలు), నోట్ బుక్‌లు, వర్క్‌బుక్‌లు, 3జతల యూనిఫామ్ క్లాత్ కుట్టు కూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగుతో పాటు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీషు–తెలుగు డిక్షనరీ (6–10 తరగతి పిల్లలకు), పిక్టోరియల్ డిక్షనరీ (1–5 తరగతి పిల్లలకు) ఉండనున్నాయి. జగనన్న విద్యాకానుక కిట్ కు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (%ుజ×%) సహా 4 దశల్లో నాణ్యత పరీక్షలు కూడ పూర్తి చేశారు. ప్రతి విద్యార్థికి దాదాపు రూ.2,400ల విలువైన విద్యా కానుక పంపిణి చేస్తున్న ఘనత ఒక వైఎస్సార్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

## వైభవ్వ పేతంగా కాశీపూడిలో శ్రీకోదండ రామాస్వామి మందిరం పునఃప్రతిష్టా



గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని శీపూడి శివారులోని కాశీపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోదండరామస్వామి మందిరంలో రాముడు సీత, లక్ష్మణుడుల విగ్రహాలను ప్రతిష్టను సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మాజీ బ్యాంక్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ గంజా విజయకుమార్ వితరణతో ఏర్పాటు చేసిన స్వామి వారి విగ్రహాలను ప్రతిష్టంచారు. తెల్లవారుజాము నుండి గోపూజ పుణ్యాహావాచన, లక్ష్మి గణపతి హోమంను స్వర్ణసత్యసాయి మణికంత గురుక్కుల్ అధ్వర్యంలో శాస్త్రోంకంగా నిర్వహించారు. అనతరం అన్నసమారధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంజా నారాయణ, అలయ ధర్మకర్తలు గుంజ సోదరులు, అలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతనతో ఉండాలి



భీమవరం, జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న పురాతన దేవాలయం శ్రీ సీతారామలింగేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణానికి సోమవారం ఉదయం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ మందారపు శ్యామ్ సుందర బాబు, భాగ్యలక్ష్మి దంపతులచే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవ చింతన ఉండాలని దైవ భక్తితోనే మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. పురాతన దేవాలయమైన శ్రీ సీతారామలింగేశ్వర స్వామి దేవస్థానం పునః నిర్మించుకోవడం ఎంతో విశేషమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును ఆలయ పాలకవర్గం ఘనంగా సత్కరించారు. ఇటీవలే ఈ ఆలయ పునః నిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులు రూ.10 లక్షల 33 వేల 334 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రుద్రరాజు ఫణిరామకిషోర్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, జాతీయ బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, భోగిరెడ్డి హనుమాన్, చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలకవర్గ సభ్యులు నొడగల జోగారావు, కొమ్ము శ్రీనివాస్, పులపర్తి నాగమణి, అన్నపూర్ణ దేవి, నరసింహారావు, సత్యవతి, బుపెంద్ర శివ, ఈవోలు తోట శ్రీనివాస్, దండు కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరవాసరం గ్రామంలోని కట్టావారి వీధిలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ నూతన విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి రాధా, గూడూరి కొండ, కట్టా తిరుపతి, గుడాల వెంకట శ్రీనివాస్, కట్టా అయ్యవారు, గోవిందరావు, నూకల కనకారావు, నాగరాజు శ్రీనివాసరాజు, గొలగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

## డ్రోన్స్ పరికరాలతో కుందేరు అభివృద్ధి పనులు ప్రారంభించిన చీరాల ఎమ్మెల్యే



చీరాల, జూన్ 12, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ పరిధిలో టి.టి.డి కళ్యాణ మండపం దగ్గర, కుందేరు వద్ద డ్రైన్స్ లలో,దీర్ఘకాలంగా ఉన్న జమ్ము, చెట్లు, మట్టిని తొలగించుటకు పూడికలు తీయించుటకు, డ్రోన్స్ పరికరాలతో చేపట్టిన పనులను, చీరాల శాసన సభ్యులు కరణం బల రామ కృష్ణమూర్తి ప్రారంభించారు. త్వరితగతిన కుందేరులో పేరుకుపోయిన జమ్మూ, మట్టి, ఇతర పూడికలను తొలగించాలని, అధికారుల ను ఆదేశించారు.కార్యక్రమంలో వేటపాలెం ఎంపీడీఓశర్మ, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు,అర్బ న్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, డ్రైనేజీ డి.ఇ. సుబ్బారావు, మున్సిపల్ డి.ఇ.ఐసయ్య, ఎలక్ట్రి కల్ డి.ఇ. సూర్య ప్రకాష్ రావు,ఆర్ అండ్ బి డి.ఇ.నరసింహులు, పంచాయితీ సెక్రెటరీలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

### సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విద్యా కానుక కిట్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య సూచించారు. ఏర్పేడు మండల కేంద్రమైన జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యా కమిటీ చైర్మన్ నల్లపాలెం సాంబయ్య అధ్యక్షతన ప్రధానోపాధ్యాయిని సునీత ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లను శివయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకు కార్పొరేట్ విద్య అందించేందుకు చేస్తున్న కృషి ప్రతి ఒక్క తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని సూచించారు. నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థికి విద్యాభ్యాసం సజావుగా జరగడం కోసం అవసరమైన ప్రతి ఒక్క వస్తువు సౌకర్యము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని కొనియాడారు నాణ్యమైన విద్యతో విద్యార్థులు మరింత ఉజ్వల భవిష్యత్తు వైపు పయనించాలని అప్పుడే జగనన్న కలలు సాకారం అవుతాయని శివయ్య సూచించారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా విద్యార్థి పాఠశాలకు హాజరైన మొదటి రోజే విద్యాభ్యాసానికి అవసరమైన ప్రతి ఒక్క వస్తువు కొనే పని లేకుండా పాఠశాలలోనే అందించడం ఇప్పటివరకు ఎవ్వరూ చేయలేనటువంటి సాహసోపేత మయిన చర్యగా శివయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నల్లపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పంపిణీ



చీరాల, జూన్ 12, ప్రజాపాలన : విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తూ, చదువుల భారమంతా, తన భుజాలకెత్తు కున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం, వరుసగా నాలుగో ఏడాదీ జగనన్న విద్యాకానుకను అందిస్తోందని, పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ ప్రతినిధి, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.తాడివలస దేవరాజు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుండి పదో తరగతి వరకు, చదివే 43,10,165 మంది విద్యార్థులకు, రూ.1,042.53 కోట్ల ఖర్చుతో, విద్యాకానుక కిట్ల పంపిణీని,ముఖ్యమంత్రి జగన్ సోమవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం,క్రోసూరులో లాంఛనంగా ప్రారంభించగా, పేరాల హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్‌రాజు, వార్డుకౌన్సిలర్ మల్లెల లలిత రాజశేఖర్, డాక్టర్ తాడివలస దేవరాజు తదితరులు అందించారు. బీఎస్ఎన్ఎల్, ఏపీ ఫై బర్ నెట్ ద్వారా 45,000 పాఠశాలల్లో ఇంటర్ నెట్ సదుపాయం సమకూరనుందని, ఇక ప్రాథమికస్థాయి నుంచే, విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లిష్‌లో నైపుణ్యం సాధించేలా, టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్ పరీక్షలకు శిక్షణ ఇవ్వను న్నారని, ప్రధానోపాధ్యాయులు సాల్మన్‌రాజు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాల్మన్‌తో పాటు, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ పవ ని భానుచంద్రమూర్తి, గాంధీ, చంద్ర, ప్రసన్నకుమారి, వెలుగొండా రెడ్డి, కృష్ణ మోహన్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలలో ఆట పాటలతో విద్య: ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎస్.పుష్పవల్లి



వేటపాలెం, జూన్ 12, ప్రజాపాలన : అంగన్వాడీ కేంద్రాలలో, ఆటపాటలతో నేర్పే విద్య, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తుందని, వేటపాలెం1 సెక్టార్ సూపర్వైజర్ ఎస్.పుష్పవల్లి అన్నారు.సెక్టార్ పరిధిలోని రావూరిపేట-1 అంగన్వాడి కేంద్రంలో, నిర్వహించిన జన భాగీ దారీ కార్యక్రమాన్ని సూపర్వైజర్ పుష్పవల్లి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పుష్పవల్లి మాట్లాడుతూ, మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో, 90 శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని, శారీరక, సాంఘిక, భాష, మానసిక, మేధ, సృజనాత్మక అభివృద్ధిలు సాధించడానికి, పిల్లల్లో నైపుణ్యతను పెంపొందించుటకు, అంగన్వాడి కేంద్రాలు దోహద పడతాయన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ, అంగ న్వాడి కేంద్రాల్లో చేర్చాలని కోరారు. ఆటపాటల ద్వారా విద్యను అందించాలని, పలు సలహాలు, సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అం గన్ వాడి సిబ్బందికి పుష్పవల్లి వివరించారు. కార్యక్రమంలో అంగ న్వాడీ సిబ్బంది, పిల్లల తల్లి దండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్త కడియం యోబుకు నివాళులర్పించిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జ్రా



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 12 (ప్రజాపాలన ప్రతినిధి ): స్థానిక క్రిస్టియన్ పాలెం ఐదో వార్డు వైఎస్ఆర్సిపి కార్యకర్త కడియం యోబు సోమవారం ఉదయం అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించిన సందర్భంగా వారికి మా ఘనమైన నివాళులర్పిస్తున్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా. ఈ సందర్భంగా గోపిరెడ్డి చారిటీస్ తరఫున వారి అంత్యక్రియల నిమిత్తం శవ పేటిక బాక్స్ ను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఎస్సీ సామాజిక వర్గం తరపున తెలియజేశారు.

## అలుపెరుగని సేవలకు అభినందనలు: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 12 ప్రజాపాలన ప్రతినిధి ): మండు టెండలను సైతం లెక్కచేయకుండా బందోబస్తు విధులు నిర్వహించిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది - అభినందించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ .సోమవారం (12.06.2023) క్రోసూరులో ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టంగా బందోబస్తు విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని అభినందించిన ఎస్పీ . అందరి సమిష్టి కృషి వల్లనే నేటి సీఎం పర్యటన బందోబస్తు విజయవంతమైందని తెలిపిన ఎస్పీ . ఈ సందర్భంగా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించిన గుంటూరు రేంజ్ %×+ూ% పాలరాజు ఐపీఎస్ మరియు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ .

## పొన్నూరు మున్సిపాలిటి కి ఆరు ఈ ఆటోలు



పొన్నూరు జూన్12(ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మున్సిపాలిటికి ఆరు ఈ ఆటో లను మున్సిపల్ మరియు పురపాలక శాఖ పంపిణీ చేసినట్లు కమిషనర్ షేక్ నయుం కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణకు పర్యావరణహితంగా ఉండేందుకు ఈ ఆటోలను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. వార్డుల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించేందుకు ఉపయోగిస్తామని తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం: రోటరీ గవర్నర్ తాళ్ల రాజశేఖర్



పొన్నూరు జూన్12( ప్రజా పాలన ప్రతినిధి ) :రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన మండల పరిధిలోని మాచవరం గ్రామంలో గ్రామ వికాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం హిందూ స్మశాన వాటిక నందు రూ 30 వేలు విలువ గలిగిన ఆరు బెంచిలను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామస్తులతో గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరిగింది.. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే ఆ దేశం అభివృద్ధి బాట పడుతుందని పేర్కొన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పోలియో పూర్తిస్థాయిలో నిర్మూలించగలిగిందని ప్రస్తుతం ప్రజలకు ఉన్న అవసరాల నిమిత్తం విద్యా వైద్య రంగాలలో పలు సేవలను అందించడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు ప్రతి స్కూలులో విద్యార్థిని విద్యార్థులు నేలపై కూర్చొని చదువుకునే పరిస్థితి ఉండకూడదని అన్ని పాఠశాలలకు బెంచిలను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీంతోపాటు ఆడపిల్లలకు టాయిలెట్స్ సైకిల్లు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ వికాస కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రజలు అవసరాలను తెలుసుకొని వాటిని సమకూర్చేందుకు రోటరీ తన వంతు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ వికాస కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వికాస్ రీజనల్ చైర్మన్ కొల్లా శ్రీనివాసరావు, పొన్నూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు బోడపాటి రామారావు కార్యదర్శి , నన్నపనేని బాలకృష్ణ ,పాములపాటి రవీంద్రనాథ్ ,కొత్త మాసు రామకృష్ణ, బి వి చౌదరి, రాజేంద్ర చౌదరి, వెలగా వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, గ్రామ మాజీ సర్పంచ్ వెలగా సుబ్బారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో గుర్తు తెలియని దుండగులు చోరీకి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలోని శరకణం శ్రీను ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు వెనుక తలుపు గడియ తొలగించి, లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఇంటిలోని కుటుంబ సభ్యులందరూ ఆరుబయట నిద్రించడంతో వెనుక తెలుపు గుండ దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు బాధితుడు శరకనం శ్రీను జగ్గంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. తలుపు గడియ పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు బీరువా తలుపులు తెరిచి, బీరువాలోని 7:30 కాసుల బంగారపు వస్తువులు, 20 తులాల వెండి అపహరించకపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో రంగంలోకి దిగిన జగ్గంపేట ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాకినాడ జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు క్లూస్ టీం ద్వారా వేలిముద్రల సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పీ గా సతీష్ కుమార్ ఐపీఎస్ గారు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వేసవికాలంలో జరిగే దొంగతనాలు దృశ్య గ్రామాలలో ప్రతిరోజు అవేర్నెస్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలీసులు ఇంతిలా ప్రజలకు వివరిస్తున్న సరే కొంతమంది అజాగ్రత్తగా వారి యొక్క విలువైన వస్తువులను ఇంటిలో ఉంచుకుని వాటికి సరైన సెక్యూరిటీ కల్పించి బందోబస్తుగా తలుపు గడలు లేకుండా ఉండడంతో ఇటువంటి దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఆరు బయట నిద్రించేవారు వారి యొక్క ఇంటిలోని వస్తువుల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్సై విద్యాసాగర్ వెంట ఏఎస్ఐ నూకరాజు, జగ్గంపేట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల విశేషప్రతిభ

**ఎన్.పి.టి.ఇ.యల్, స్వయం పరీక్షలలో, 302మంది ఉత్తీర్ణత, టాపర్‌గా నిలిచి సూపర్‌స్టార్ అవార్డు పొందిన సెయింట్‌ఆన్స్ విద్యార్థి**



చీరాల, జూన్ 12, ప్రజాపాలన : స్వయం యస్.పి.టి.ఇ.యల్ వారు నిర్వహించిన అర్హత పరీక్షలలో, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీ రింగ్ అండ్ టెక్నాలజి, విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతు ల లక్ష్మణరావులు సంయుక్తముగా తెలియజేశారు. యన్.పి.టి.ఇ.యల్ (స్వయం) మినిస్ట్రీ ఆఫ్ హుమన్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్, ఇండియ న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి,మద్రాసు వారిచే, ఆన్ లైన్ సర్టిఫికెషన్ కోర్సులను నిర్వహిస్తుంది. ఇందులో ఇంజినీరింగ్ విద్యార్థులు రిజిస్టరై, ఆధునిక టెక్నాలజీ సంబధించిన కోర్సులను అభ్యసించవచ్చునని, స్వయం యన్.పి.టి.ఇ.యల్ (స్వయం) జనవరి 2023 నుండి ఏప్రియల్ 2023 మధ్యకాలములో, వారు నిర్వహించిన పరీక్షల నందు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి 302 మంది ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్లు పొందినట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్.మొయిద వేణుగోపాల రావు తెలిపారు. ఈ పరీక్షలలో ఒకరు గోల్డ్ మెడల్, 5గురు టాపర్స్, 32 మంది సిల్వర్ మెడల్స్, 125మంది ఎలైట్ మెడల్స్‌తో పాటు, 14 మంది సర్టిఫికెట్లు, మొత్తం 302 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ పరీక్షలలో స్పెషల్‌విభాగములో బి.టెక్ (సి.యస్.ఇ బ్రాంచి) 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి షేక్ జమీర్ బాషా (20ఎఫ్ 01ఏ 05హెచ్5) 3కోర్సులలో(ప్రోగ్రామ్మింగ్ ఇన్ జావా, ఇంట్రడక్షన్ టు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, జాయ్ ఆఫ్ కంప్యూటింగ్ యూజింగ్ పైథాన్) టాపర్‌గా నిలిచి, యన్.పి.టి.ఇ.యల్ సూపర్ స్టార్ అవార్డును పొందాడని తెలియజేశారు.స్వయం యన్.పి.టి.ఇ.యల్, మినిస్ట్రీ ఆఫ్ హుమన్‌రిసోర్స్ అండ్ డెవలప్మెంట్,ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి,మద్రాసు వారు, కళాశాలను లోకల్ యాక్టివ్ చాప్టర్గా గుర్తించినట్లు, కళాశాల సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ (స్పాక్) డా.డి.వి.యన్ సుకన్య తెలియజేశారు. ఈ పరీక్షలలో అత్యధికముగా ఉత్తీర్ణత, అవార్డులు సాధించిన విద్యార్థులకు, కళాశాల యాజమాన్యం అభినందనలు తెలి యజేసి, ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన, యన్.పి.టి.ఇ.యల్ ఫ్యాకల్టి టీమ్‌ను అభినందించారు. స్వయం యన్.పి.టి.ఇ.యల్ వారు నిర్వహించిన పరీక్షలలో, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## శుక్ల నిర్వహణలో సురక్షిత దృష్టి వాగ్దానం చేసిన ఎల్విపిఇఐ

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 12:కంటిలోపల వయో–సంబంధితంగా వచ్చే మార్పులు సాధారణంగా శుక్లానికి ప్రధాన కారణం మధుమేహం, కిడ్నీ వ్యాధి, గ్లకోమా, కంటి గాయాలు, ఇన్ఫెక్షన్లు, కంటిలోపల ఇన్ఫమేషన్, కొన్ని ప్రత్యేక మందుల దీర్ఘకాల వాడకం, మరియు ధూమపానం వంటి ఇతర కారకాలు కూడా శుక్లం పెరగడానికి దోహదం చెయ్యవచ్చు.శుక్లాన్ని తొలగించిన తరువాత, అది తిరిగిరాదు. ఈ స్థితికి సాధారణ లేజర్ ప్రక్రియతో చికిత్స చేయవచ్చు. శుక్ల శస్త్రచికిత్సలో పురోగతులున్నప్పటికీ, పునరుద్ధరించలేని దృష్టి హానికి దారితీయగల వాటితో సహా సమస్యలను నివారించడానికి సూక్ష్మత మరియు సంరక్షణను నిర్ధారించడం చాలా ముఖ్యం. అందువలన, అనుభవజ్ఞుడైన ఆఫ్తల్మాలజిస్ట్ నేతృత్వంలోని బృందం శస్త్రచికిత్సను నిర్వహించడం అత్యంత ఆవశ్యకం. శుక్లం ప్రారంభ దశలలో గుర్తించడం కళ్ళద్దాలు మార్చడం కొంత సహాయపడవచ్చు. అయినప్పటికీ, శుక్లం పెరుగుతున్న కొద్దీ, శస్త్రచికిత్స మాత్రమే ఆచరణీయ ఎంపికగా మిగులుతుంది. చాలామంది శుక్లాన్ని తొలగించడానికి అది పూర్తిగా ముదరాలని నమ్ముతారు. కానీ, ఇది ఇక నిజంకాదు. శుక్ల శస్త్రచికిత్స సురక్షితమైనది. ఊహించగల ప్రక్రియ. తగ్గిన చూపు వ్యక్తి దైనందిన జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తున్నట్లయితే, దీనిని చేయవచ్చు."అని డా సుషాంక్ అశోక్ భలేరావ్, కన్సల్టెంట్, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విజయవాడ అన్నారు. శుక్ల శస్త్రచికిత్స సమయంలో అది నిర్దుష్టతతో జరిగేటట్లు నిర్ధారిస్తూ మరియు శస్త్రచికిత్స అనంతర సమయంలో అత్యంత జాగ్రత్త తీసుకుంటూ అప్రమత్తతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం." అని చెప్పారు డా సుషాంక్ అశోక్ భలేరావ్. వృద్ధాప్య కారణంగా క్షీణత మార్పులు శుక్లం రావడానికి అత్యంత సాధారణ కారణం. వయస్సుతో, సహజ లెన్సులోని ప్రోటీన్ క్షీణిస్తుంది. దీని ఫలితంగా మసకబారిన లెన్సును శుక్లం అంటారు. అయినప్పటికీ, శుక్లాలు మధుమేహం, కిడ్నీ వ్యాధి, గ్లకోమా, కంటి ఇన్ఫెక్షన్లు, ఇన్ఫమీషనుతోపాటు కంటి గాయాలు మరియు కొన్ని ప్రత్యేక మందుల దీర్ఘకాల వాడకంవంటి అంతర్లీన ఆరోగ్య స్థితులవలనకూడా రావచ్చు. ధూమపానం మరొక దోహదపడే కారం అదనంగా, కాలుకూడా శుక్లం పెరగడానికి దోహదం చెయ్యవచ్చు. అదనంగా, జన్యు లేదా జీవక్రియ లోపాలు, ఇన్ఫెక్షన్లు లేదా గాయం కారణంగా శిశువులు లేదా చిన్న పిల్లలలో కంటిశుక్లం సంభవించవచ్చు.కంటిగుడ్డు మబ్బుగా కనిపించడం, అస్పష్టమైన చూపు, ద్వంద్వ దృష్టి, రాత్రి చూపు సరిగా లేకపోవడం, మిరుమిట్లుగొలిపే కాంతి కారణంగా వాహనం నడపడంలో ఇబ్బంది, రంగుల కాంతివలయాలు మరియు మసక వెలుతురులో చదవడంలో ఇబ్బందివంటి వివిధ లక్షణాలతో కంటిశుక్లం కనిపిస్తుంది. కంటిలో తెల్లగా కనిపించడం. (ల్యూకోకోరియా), మెల్లకన్ను మరియు కనుగుడ్లు అసంకల్పితంగా కదలిపోవడంవంటి లక్షణాలు పిల్లలలో ఉ ండవచ్చునని తెలిపారు.

## విద్యా రంగంలో సంస్కరణలు దేశానికే తలమానికం: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విద్యా రంగంలో జగనన్న ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు దేశానికే తలమానికమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు.ముత్యాలంపాడులోని గొట్టిముక్కల సూర్యనారాయణ రాజు ప్రభుత్వ పాఠశాలలో 500 మంది విద్యార్థులకు సోమవారం ఆయన జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యాలయాలు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతాయో తెలియని దయనీయ పరిస్థితులలో ఉండేవని కానీ నేడు సకల వసతులతో కళకళలాడుతున్నాయన్నారు. అమ్మఒడి, నాడు%––%నేడు కింద మౌలిక వసతుల కల్పన, గోరుముద్ద, విద్యాకానుక, ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్ ఇలా చిన్నారుల బంగారు భవిష్యత్ కోసం చేయగలిగినంతా సీఎం వైఎస్ జగన్ చేస్తున్నారన్నారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం రోజున ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా విప్లవానికి నాంది పలుకుతూ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగపరచుకుని.. ప్రతి ఒక్క విద్యార్థి చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి.పుష్ప, ఎలిమెంటరీ స్కూల్ ప్రిన్సిపల్ పరమేష్, నాయకులు పెనుమత్స రాజు, మానం వెంకటేశ్వరరావు, గోవింద్, బెజ్జం రవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా సర్కారు బడులు: శాసనసభ్యులు కృష్ణప్రసాదు



మైలవరం, ప్రజా పాలన ప్రతినిధి : సర్కారు బడి పిల్లలు అన్ని అంశాల్లోను కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థులతో సమానంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలుచేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాదు గారు పేర్కొన్నారు.మైలవరంలోని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక పథకం కింద శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారు విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం కిట్లను అందజేశారు. అనంతరం శాసనసభ్యులు కృష్ణప్రసాదు ప్రసంగిస్తూ ప్రభుత్వ బడికి వచ్చే పిల్లలకు జగనన్న విద్యాకానుక కింద ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, కుట్టు కూలితో సహా మూడు జతల యూనిఫామ్ క్లాత్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగుతోపాటు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ (6%––%10 తరగతి పిల్లలకు), పిక్టోరియల్ డిక్షనరీ (1%––%5 తరగతి పిల్లలకు)తో కూడిన ఒక్కొక్కరికి సుమారు రూ.2500 విలువైన కిట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేదల పిల్లల పట్ల ఉన్న నిబద్ధతకు, జగనన్న పాలనకు మచ్చుతునక విద్యాకానుక అని అన్నారు.నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి చదివే 43,10,165 మంది విద్యార్థులకు రూ. 1,042.53 కోట్ల ఖర్చుతో విద్యాకానుక కిట్ల పంపిణీని సీఎం జగనన్న పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో ప్రారంభించారని వెల్లడించారు.

## పేదల చదువుల కోసం జగనన్న విశేష కృషి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు నాణ్యమైన చదువుతో పాటు, పౌష్టికాహారం, కార్పొరేట్ స్థాయి వసతులు, ఇంగ్లీష్ మీడియం చదువుతో పాటు, అమ్మఒడి, విద్యా కానుక, ఫ్రీ యూనిఫామ్ తదితర ఎన్నో విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రి గా జగన్ చరిత్రలో నిలిచారని, ప్రముఖ విద్యావేత్త, వై సీ పీ సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాటశాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జగనన్న విద్యా వ్యవస్థలో తీసుకు వస్తున్న వినూత్న కార్యక్రమాలు విజయవంతం కావడానికి అటు టీచర్లు, తల్లిదండ్రులు, పిల్లలు అందరూ సహకరించాలని కోరారు. గవర్నమెంట్ పిల్లలు ఈరోజు అన్ని రకాలుగా కార్పొరేట్ స్కూల్ పిల్లలతో పోటీ పడుతున్నారని అన్నారు. పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రధమ ర్యాంకులు సాధించి జగనన్న సత్సంకల్పానికి మద్దతు ఇచ్చారన్నారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామన్నారు.పిల్లలకు టెక్స్ట్ పుస్తకాలు,నోట్ బుక్స్, షూస్, సాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రాజా, స్కూల్ చైర్మన్ కాపవరపు వెంకట రమణ, ఎంపీటీసీ ఆకుల శ్రీధర్ పలువురు నాయకులు, స్కూల్ ఇంఛార్జి హెడ్ మాస్టర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగనన్న విద్య కానుక



ప్రజా పాలన న్యూస్ ప్రతినిధి.:ఏర్పేడు మండలం కుక్కలగుంట ప్రాథమిక పాఠశాల ఎండి పుత్తూరు బండారుపల్లి పాప నాయుడుపేట ఏర్పేడు పొంగూరు మొదలగు ప్రభుత్వ పాఠశాలలో జగనన్న విద్య కానుకను విద్యార్థులకు అందజేశారు. జగనన్న నిరుపేద విద్యార్థులకు ఆశాజ్యోతి విద్యను ప్రతి పేదవాడు మధ్యతరగతి నుంచి ఉన్నత స్థాయి వరకు విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో ఈ జగనన్న విద్యా కానుకను తొలిరోజే ఆరంభించడం ఆయనకే సాధ్యమని కుక్కలగుంట సర్పంచ్ కృష్ణయ్య మరియు ఎండి పుత్తూరు సర్పంచ్ మోహన్ ప్రియ కొనియాడారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సి.ఆర్ మీడియా అకాడమి కార్యాలయంలో రక్త దాతలకు ప్రత్యేక సన్మానం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్.12 : "ప్రపంచ రక్త దాత దినోత్సవం" సందర్భంగా స్వచ్ఛంద రక్త దాతలకు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం (13.06.2023) ఉదయం 11 గంటలకు సి.ఆర్ మీడియా అకాడమి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రక్త దాతలకు అభినందనలు తెలిపేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమంలో మీడియా పాత్రికేయులతో పాటు ఎక్కువ సార్లు రక్త దానాన్ని చేసి ఎంతో మందికి ప్రాణ దానం చేసిన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సన్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా బ్లడ్ బ్యాంక్స్ %ఉ% ప్రాజెక్ట్స్, రెడ్ క్రాస్ సొసైటీ ఎపి స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ బి.వి.ఎస్. కుమార్, మెడికల్ ఆఫీసర్, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, రిటైర్డ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. టి.వి. రమణ రావు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ప్రధాన కార్యదర్శి జి. అంజనేయులు పాల్గొంటారని చైర్మన్ తెలిపారు. పలువురు స్వచ్ఛంద రక్తదాతలు, మీడియా అకాడమి సెక్రటరీ మామిడి పల్లి బాలగంగాధర్ తిలక్ తో పాటు తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో హాజరుకానున్నారని చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## సామాజిక సేవలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం అభినందనీయం: ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి, ప్రజా పాలన ప్రతినిధి: దుగ్గిరాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా నిర్మిస్తున్న ఫుట్ బ్రిడ్జి పనులను ఇరిగేషన్, పంచాయతీరాజ్ మరియు కంపెనీ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల అవసరాలకు వారి సామాజిక బాధ్యత ద్వారా అండగా నిలుస్తున్న స్థానిక కార్పొరేట్ సంస్థల బాధ్యత అభినందనీయమని ఈ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణాలను చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు.

# భోళా శంకర్'లో మెయిన్ హైలైట్స్ అవే




టాలెంటెడ్ డైరెక్టర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'వేదాళం' రీమేక్ 'భోళా శంకర్' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో కీర్తి సురేష్, చిరంజీవికి చెల్లెలిగా నటిస్తోంది. అయితే, ఈ సినిమా గురించి ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. సినిమాలో మెగాస్టార్ కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని.. ముఖ్యంగా మెగాస్టార్ – వెన్నెల కిషోర్ – కమెడియన్ సత్య – హైపర్ అది ల మధ్య వచ్చే కామెడీ సీన్స్ మెయిన్ హైలైట్ గా నిలుస్తాయని.. ఈ సీన్స్ లో వింటేజ్ చిరంజీవి గుర్తుకు వస్తారని తెలుస్తోంది. ఇక మెగాస్టార్ తన కెరీర్ లో 'భోళా శంకర్' పాత్ర కోసం పూర్తి డిఫరెంట్ లుక్ లో కనిపించబోతున్నారు. మెహర్ రమేష్ కూడా ఈ సినిమా స్క్రిప్ట్ ను బాగా డిజైన్ చేశాడు. కథలోని మెయిన్ ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా వచ్చాయట. ఎంతైనా హీరోలను స్టైలిష్ గా చూపించడంలో మెహర్ రమేష్ కి మంచి టాలెంట్ ఉంది. మరీ మెగాస్టార్ ను మెహర్ రమేష్ ఎంత కొత్తగా చూపిస్తాడో చూడాలి. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన కంటెంట్ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది.

## 'హరిహర వీరమల్లు' పరిస్థితి ఏమిటి ?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. అయితే, ఈ సినిమా షూటింగ్ కి ప్రస్తుతం బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. మరి హరిహర వీరమల్లు కొత్త షెడ్యూల్ ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ ఫ్యాన్స్ మెసేజ్ లు చేస్తూ ఉన్నారు. మరోవైపు పవన్ రాజకీయ యాత్ర కోసం సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 'హరిహర వీరమల్లు' కొత్త షెడ్యూల్ పరిస్థితి ఏమిటి ? అనేది ప్రస్తుతం హాట్ టాపిక్. ఐతే, జూలైలో పది రోజుల పాటు పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' కోసం డేట్స్ కేటాయించాడని టాక్. జూలైలో జరగబోయే షెడ్యూల్ లో పవన్ కళ్యాణ్ పై ఓ యాక్షన్ ఎపిసోడ్ ను షూట్ చేయనున్నారు. ఇప్పటికే ఈ యాక్షన్ ఎపిసోడ్ తాలూకు సెటప్ ను మొత్తం రెడీ చేశారు. కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సమంత కి స్టార్ ఆఫర్లు రావట్లేదా..?



ఏమాయ చేసావె సినిమా నుంచి సౌత్ ఆడియన్స్ ను ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ని మాయ చేస్తూనే ఉంది సమంత. ఒక హీరోయిన్ గా తన కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లోనే హీరో ని పెళ్లాడటం రెండు మూడేళ్లు అయ్యేలోగా అతని తో డైవర్స్ అవడం సమంత కెరీర్ ని రిస్క్ లో పడేసింది. ఎలాగోలా కొద్దిగా గ్యాప్ ఇచ్చి తిరిగి సినిమాల్లో బిజీ అయ్యేలోగా మయోసైటిస్ అనే వ్యాధి వల్ల కొన్నాళ్లు బాధపడింది. అయినా కూడా వచ్చిన అవకాశాల ను వదలకుండా చేస్తూ వస్తుంది సమంత. తెలుగు లో ప్రయోగాత్మక సినిమాలు చేయాలని ఫిక్స్ అయిన సాం శాకుంతలం రిజల్ట్ షాక్ ఇవ్వడంతో ఆలోచనలో పడింది. మరోపక్క బాలీవుడ్ లో సమంత కు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ అక్కడ వెబ్ సీరీస్ సినిమాలు సైన్ చేసిన సమంత తనని ఇంతగా ఆదరించిన తెలుగు ఆడియన్స్ ని మిస్ చేసుకోవాలని అనుకోవట్లేదు. అందుకే సమంత తెలుగు లో కూడా కొనసాగించాలని అనుకుంటుంది. కానీ అమ్మడికి ఇక్కడ సరైన ఆఫర్లు రావట్లేదు. అసలు స్టార్ హీరోలైతే సమంత ని అసలు పట్టించుకోవట్లేదని తెలుస్తుంది. దర్శక నిర్మాతలు ఎవరైనా సమంత ని రిఫర్ చేసినా నో నో అనేస్తున్నారట. సమంత ఏం చేసినా సరే అదో నెగటివిటీ ఏర్పడేలా చేస్తుంది. అది తన తప్పు కాకపోయినా సరే ఆమె ని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. అందుకే స్టార్ హీరోల సినిమాల్లో సమంత కి తీసుకోవడానికి ఆలోచిస్తున్నారు. అయితే సమంత మాత్రం ఎవరు అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా తన మార్క్ సినిమా లతో అలరించాలని ఫిక్స్ అయ్యింది. అంతేకాదు యువ హీరోల సినిమాల్లో నటించి తన సత్తా చాటాలని చూస్తుంది. ఇప్పటికే సిద్ధు జొన్నలగడ్డ సినిమా కు సమంత సైన్ చేసినట్టు తెలుస్తుంది. ఈ సినిమా ను నందిని రెడ్డి డైరెక్ట్ చేస్తున్నారు. డీజే టిల్లు తో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న సిద్ధు వరుస ఛాన్స్ లు అందుకుంటున్నాడు. ఇప్పుడు ఏకంగా సమంత తో జత కడుతున్నాడు. ఇదేకాదు సమంత మరో యంగ్ హీరో సినిమా లో కూడా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. యంగ్ హీరోల తో నటిస్తూ కెరీర్ మళ్లీ కొత్తగా మొదలు పెట్టిన ఫీలింగ్ కొనసాగించాలని అనుకుంటుంది సమంత. మరి సమంత ఈ కొత్త నిర్ణయం ఆమె కెరీర్ ని ఎలా తీసుకెళ్తుంది అన్నది చూడాలి. నందిని రెడ్డి తో సమంత ఆల్రెడీ జబర్దస్త్ ఓ బేబీ సినిమాల్లో నటించింది. ఈ సారి వారిద్దరు కలిసి హ్యాట్రిక్ సినిమా చేస్తున్నారు.

# నేను సైతం అంటూ ముందుకు వచ్చిన అనన్య బిర్లా



ప్రభాస్ హీరో గా నటించిన ఆదిపురుష్ సినిమా ఈనెల 16న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. రామాయణం ఇతివృత్తంతో రూపొందిన ఈ సినిమా ను జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు.. అందరూ ఈ సినిమా ను చూడాలనే ఉద్దేశ్యంతో ఎంతో మంది మంచి మనసు చేసుకుని... పెద్ద మనసు చేసుకుని ముందుకు వస్తున్నారు. ఇటీవలే ప్రముఖ బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ ఈ సినిమా ను పది వేల మంది అనాథ పిల్లల కు చూపించబోతున్నట్లుగా ప్రకటించి టికెట్లు బుక్ చేసిన విషయం తెల్సిందే. ఆయన దారి లో ఇప్పుడు ప్రముఖ గాయని అనన్య బిర్లా కూడా ఏకంగా పది వేల టికెట్లు బుక్ చేసి పిల్లల సేవా సంస్థల కు మరియు అనాథాశ్రయాల కు అందించబోతుంది. ప్రముఖ వ్యాపార వేత్త కుమార్తె అయిన కుమార మంగళం బిర్లా కూతురు అయిన అనన్య బిర్లా ఈ మధ్య కాలం లో బాలీవుడ్ లో సింగర్ గా బిజీ బిజీ గా ఉన్న విషయం తెల్సిందే. సింగర్ గా అనన్య బిర్లా మంచి పేరును దక్కించుకున్నారు. ఇప్పుడు ఆదిపురుష్ సినిమా యొక్క టికెట్లు పది వేల మందికి అందించడం ద్వారా ఆమె మంచితనం చాటుకున్నారు. ఆదిపురుష్ సినిమా ను కేవలం రణబీర్ కపూర్.. అనన్య బిర్లా మాత్రమే కాకుండా ఇంకా ఎంతో మంది తాము చూపిస్తాము అంటూ ముందుకు వస్తున్నారు. అనన్య నేను సైతం అంటూ ఆదిపురుష్ టికెట్ల ను బుక్ చేయడం తో విడుదల వరకు ఇంక ఎంత మంది వస్తారో చూడాలి. ఇటీవలే శ్రేయాస్ మీడియా అధినేత శ్రీనివాస్ కూడా ఖమ్మం జిల్లా మొత్తం లోని రామాలయాల్లో 101 టికెట్స్ చొప్పున ఆదిపురుష్ టికెట్ల ను ఉచితంగా ఇవ్వబోతున్నట్లు ప్రకటించబోతున్నారు. ఆదిపురుష్ సినిమా కి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా ఎంతో మంది ఈ సినిమా యొక్క టికెట్లు ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. విడుదల కు మరో నాలుగు రోజుల సమయం ఉండగా ముందు ముందు మరింత మంది ఈ మంచి పని లో చేయి కలిపే అవకాశాలు ఉన్నాయి.

# మరోసారి జోడీ కట్టిన అల్లు అర్జున్, త్రివిక్రమ్ శ్రీనివాస్




గత కొన్ని రోజులుగా, తెలుగు ఓటిటి ప్లాట్‌ఫారమ్ ఆహా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి సంబంధించిన అద్భుతమైన ప్రకటనను టీజ్ చేస్తోంది. ఎట్టకేలకు ఈరోజు ఈ వార్తను వెల్లడించింది. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్, నటుడు అల్లు అర్జున్ మరోసారి జోడీ కట్టినట్లు ఆహా వీడియో ప్రకటించడం జరిగింది. జూన్ 14, 2023న ప్రారంభోత్సవం జరగనున్న AAA సినిమాస్ (ఆసియన్ అల్లు అర్జున్ సినిమాస్) కోసం, ఒక వాణిజ్య ప్రకటన కోసం వారిద్దరూ కలిసి వచ్చారు. అయితే, అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. వర్క్ ఫ్రంట్‌లో, అల్లు అర్జున్ తదుపరి పుష్ప 2: ది రూల్‌లో కనిపించనున్నాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ గుంటూరు కారం చిత్రం నెక్స్ట్ షెడ్యూల్ కోసం సిద్ధమవుతున్నాడు.

# సామజవరగమన విడుదల తేదీ ఫిక్స్..




ఆయన నటించిన సామాజవరగమన సినిమా విడుదల కు రెడీ అయ్యింది. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమా ను ఈ నెల 29వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఎప్పుడూ విభిన్న కథల తో సందడి చేస్తుంటాడు హీరో శ్రీ విష్ణు. ఎలాంటి హడావిడి లేకుండా థియేటర్ కి వచ్చి సింపుల్ గా హిట్ కొట్టేస్తూ ఉంటాడు. కొద్ది కాలంగా ఆయన కూడా హిట్ లకు దూరమయ్యాడు. రాజరాజ చోర బాగా ఆడినా ఆ తర్వాత వచ్చిన అర్జునా ఫల్గునా భళా తందనానలు డిజాస్టర్ అయ్యాయి. అందుకే ఈ సారి కాస్త జాగ్రత్త.. సమయం తీసుకొని మరి సామజవరగమన అనే సినిమా తో మన ముందుకు రావడానికి రెడీ అయ్యాడు. ఈ సినిమా కి రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. ఈ సినిమా నిజాని కి మే 18న విడుదల కావాల్సి ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా మూవీ కొత్త డేట్ ని ప్రకటించారు. కాగా ఇపపటికే విడుదల చేసిన ట్రైలర్ టీజర్ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఫుల్ కామెడీ మూవీ అనే విషయం స్పష్టంగా అర్థమౌతోంది. దానికి తోడు ప్రేమ కథ కూడా కావడం విశేసం. బాలు ఉరఫ్ బాలసుబ్రమణ్యం ఏషియన్ మల్టీప్లెక్సులో టికెట్ కౌంటర్ ఉద్యోగి. చిన్నప్పటి నుంచి ఒక అమ్మాయిని ప్రేమిస్తాడు. చివరికి ఆ అమ్మాయి వచ్చి అతని కి రాఖీ కడుతుంది. అలా ప్రతి అమ్మాయి అతనికి రాఖీ కడుతూనే ఉంది? మరి తర్వాత అతనికి జీవితం లోకి అతని ని ప్రేమించే అమ్మాయి అడుగుపెడుతుంది? మరి ఆ ప్రేమైనా విజయవంతమౌతుందా? ఆమె కూడా రాఖీ కడుతుందా? అతని జీవితం లో ప్రేమ అనేది రాసిపెట్టి ఉందా లేదా కథ ఆధారంగా ఈ మూవీని ఆసక్తిగా తెరకెక్కిస్తున్నారు. మామూలు గానే శ్రీ విష్ణు లో కామెడి టైమింగ్ చాలా ఎక్కువ. మరి ఆ కామెడీ టైమింగ్ ని ఈ సినిమా లో డైరెక్టర్ ఎంత వరకు ఉపయోగించుకున్నారో తెలియాలంటే.. సినిమా విడుదల అయ్యే వరకు వేచి ఉండాల్సిందే. ఈ సినిమా లో రెబ్బా మోనికా జాన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఊహ తెలిసినప్పటి నుంచి ప్రేమించిన ఓ అమ్మాయి వచ్చి సడెన్ గా రాఖీ కడితే ఏ అబ్బాయి అయినా తట్టుకోగలడా? సరే అని తట్టుకొని నిలపడితే ఇష్టపడిన ప్రతి అమ్మాయి వచ్చి రాఖీ కడితే..? స్టోరీ చాలా డిఫరెంట్ గా ఉంది కదా ఇలాంటి కథ తోనే ప్రేక్షకుల ను అలరించడానికి రెడీ అవుతున్నాడు హీరో శ్రీ విష్ణు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com